ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
నల్లగొండ- సూర్యాపేట
యాదాద్రి భువనగిరి
NALGONDA - SURYAPET
yADADRI BHUVANAGIRI
సోమవారం, 02 డిసెంబర్ 2024



# రైతులకు తీపి కబురు

- నాలుగో విడత రుణమాఫీకి ఏర్పాట్లు
- జిల్లా వ్యాప్తంగా రూ 236.90 కోట్ల రుణమాఫీ చేసేందుకు సిద్ధం
- ఉత్తర్వులు జారీ చేసిన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం

నల్లగొండ, ప్రజాజ్యోతి ప్రతినిధి:
ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు రూ. రెండు లక్షల రుణమాఫీ హామీ అమలు ప్రక్రియలో భగంగాప్రభుత్వం మరోసారి నిధులను విడుదల చేసింది. రైతులకు రెండు లక్షల రుణమాఫీ చేస్తానని హామీ ఇచ్చిన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నాలుగో విడత రుణమాఫీ చేసేందుకు ఏర్పాట్లు చేస్తుంది. ఇప్పటికే మూడు విడుదలుగా రుణమాఫీ చేసిన సర్కార్

మిగతా 2లో..

# సామాజిక సేవా కార్యక్రమాలకు బ్రాండ్ అంబాసిడర్స్ కోమటిరెడ్డి బ్రదర్స్

**నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం, మిర్యాలగూడ ఎమ్మెల్యే భత్తుల లక్ష్మారెడ్డి**

**నల్గొండ జిల్లా కేంద్రంలో ప్రతిక్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో జరుగుతున్న క్రికెట్ టోర్నమెంట్ ను ప్రారంభించిన ఎమ్మెల్యేలు**

**పాల్గొన్న మున్సిపల్ చైర్మన్ బుర్రి, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు గుమ్ముల, వైస్ చైర్మన్ అబ్బగోని, పలువురు కౌన్సిలర్లు**

**క్రికెట్ టోర్నమెంట్ కు విశేష స్పందన**



నల్లగొండ, ప్రజాజ్యోతి ప్రతినిధి:
పేదలకు, చదువుకునే విద్యార్థులకు సహాయం చేయడంలో కోమటిరెడ్డి బ్రదర్స్ బ్రాండ్ అంబాసిడర్ గా నిలిచారని నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం, మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డిలు అన్నారు. ఆదివారం ప్రతిక్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నల్లగొండలోని ఎన్జీ కళాశాలలో నిర్వహిస్తున్న నల్లగొండ ప్రీమియర్ లీగ్ సీజన్-5 క్రికెట్ టోర్నమెంట్ కు వారు ముఖ్య అతిథిగా హాజరై నల్గొండ మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్ రెడ్డి, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు గుమ్మల మోహన్ రెడ్డి, మున్సిపల్ వైస్ చైర్మన్ అబ్బగోని రమేష్ గౌడ్ తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పేదలకు, పేద విద్యార్థులకు సహాయం చేయడంలో కోమటిరెడ్డి బ్రదర్స్ ముందుంటారని అన్నారు. జిల్లా అభివృద్ధి ప్రదాత కోమటిరెడ్డి వెంకటరెడ్డి తనయుడు ప్రతీక్ రెడ్డిని కోల్పోయిన తర్వాత ఎంతోమంది

మిగతా 2లో..

## కోదాడ మైనార్టీ గురుకుల పాఠశాలను ను ఆకస్మికంగా తనిఖీ చేసిన విద్యా కమిషన్ బృందం

నాణ్యమైన ప్రభుత్వ విద్యను అందించేందుకు విద్యా కమిషన్ ప్రభుత్వ విద్యా సంస్థల అధ్యయనం ప్రభుత్వ పాఠశాలల, గురుకుల విద్యాసంస్థల స్థితిగతులను మెరుగుపరిచేందుకు కృషి చారుగొండ వెంకటేష్ విద్యా కమిషన్ సభ్యులు

కోదాడ టౌన్, డిసెంబర్ 1( ప్రజా జ్యోతి) :
రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వ పాఠశాలల్లో, గురుకుల విద్యాసంస్థల్లోని స్థితిగతులను అధ్యయనం చేసేందుకు తెలంగాణ రాష్ట్ర విద్యా

మిగతా 2లో..






# “2 కె రన్” ర్యాలీ ప్రారంభం

ప్రజాపాలన - ప్రజా విజయోత్సవాల్లో భాగంగా” 2 కె రన్”

యాదాద్రి భువనగిరి, డిసెంబర్ 01(ప్రజాజ్యోతి)
జిల్లా అదనపు కలెక్టర్ వీరారెడ్డి మట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వము ప్రజా పాలన - ప్రజా విజయోత్సవాలు ప్రతిష్టాత్మకంగా నిర్వహించబడుతోందని డిసెంబర్ 1 నుండి 9వ తేదీ వరకు జరిగే అన్ని కార్యక్రమాలను నిర్వహించడం జరుగుతుందన్నారు. మొదటి రోజు 2 కె రన్ ప్రోగ్రాం చాలా విజయవంతంగా నిర్వహించామని ఇదే స్పూర్తితో జిల్లా అధికారులు వారి వారి షెడ్యూల్స్ ప్రకారంగా ప్రభుత్వ సంక్షేమ పథకాలని తెలియజేస్తూ ప్రజలను కూడా భాగస్వామ్యం చేయాలని అన్నారు . విజయ పథములో ముందుకు తీసుకుపోవాలి అని ఇట్టి విజయోత్సవాలు ప్రజల కు అర్థం అయ్యే విధంగా ముందుకు తీసుకుపోవాలని సూచించారు. సెల్ ఫోన్ వద్దు ఆటలే ముద్దు, మహిళ లకు వరం మహాలక్ష్మి పథకం, రైతుల అండ రైతు బరోసా ,



అంటూ నినాదాలతో ర్యాలీ కొనసాగింది. ఈ కార్యక్రమం లో , ఆర్ డి ఓ కృష్ణా రెడ్డి , మున్సిపల్ కమీషనర్ రామాంజనేయ రెడ్డి, మున్సిపల్ చైర్మన్ పోతం శెట్టి వెంకటేశ్వర్లు, జిల్లా యువజన మరియు క్రీడల శాఖ అధికారి కే. ధనంజనేయులు, హెరిటేజ్ కమిటీ సభ్యులు వెంకట్ రెడ్డి , అంజయ్య ,దిడ్డి బాలాజీ . జిల్లా అధికారులు మరియు సిబ్బంది, నవభారత్ యువజన సంఘం నాయకులు కరుణ్ , విద్యార్థులు, జాతీయ , అంతర్ జాతీయ క్రీడాకారులు, యువతి య-ువకులు, క్రీడా ఉపాధ్యాయులు ఈ కార్యక్రమం లో పాల్గొన్నారు

# నిండా నిర్లక్ష్యమే..

## లక్ష్యాలు మించి ఆదాయం.. అయినా సౌకర్యాలు మృగ్యం

ఉమ్మడి నల్లగొండ జిల్లాలోని పేరు మోసిన వ్యవసాయం మార్కెట్ అది... వారంలో ప్రతి మంగళ, శని వారాలలో రెండు రోజులపాటు జరిగే సంతకు రెండు తెలుగు రాష్ట్రాల నుండి భారీ ఎత్తున రైతులు చేరుకుంటారు.... ఇక పంట దిగుబడి టైంలో పెద్ద ఎత్తున ధాన్యం కుప్పలతో రైతులు మార్కెట్ కు తరలివస్తారు.... లక్ష్యానికి మించి ఆదాయం సమకూరుతుంది.... కానీ గొంతు తడుపుకునేందుకు గుక్కెడు మంచినీటికి కరువైపోగా, మరుగుదొడ్లు లేక రైతులు ముఖ్యంగా మహిళా రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్న దుస్థితి... పశువుల కోసం ఏర్పాటు చేసిన నీటి తొట్లు పగిలిపోయి తాగునీటి కోసం మూగజీవాలు అల్లాడుతున్న పరిస్థితి....లక్షల రూపాయలతో వెచ్చించి నిర్మించిన సౌకర్యాలు శిథిలమై న పట్టించుకునే నాధుడు లేక వృధాగా మారిపోయాయి... ఏడాదిగా పాలకవర్గం లేకపోవడంతో... ఆదాయంపై తప్ప సౌకర్యాల కల్పనపై దృష్టి లేని అధికారుల వైఖరితో మిర్యాలగూడ వ్యవసాయ మార్కెట్ యార్డ్ లో దైన్య పరిస్థితి నెలకొంది.

**కనీస వసతులకు నోచుకోని మిర్యాలగూడ మార్కెట్ యార్డ్**

**నీళ్లు రాని కుళాయిలు... పనిచేయని మరుగుదొడ్లు**

**ఏడాదిగా పాలకవర్గం లేని దైన్యం..పట్టించుకోని అధికారులు**



మిర్యాలగూడ, డిసెంబర్ 01,( ప్రజాజ్యోతి ):
గతంలో మిర్యాలగూడ పట్టణ నడిబొడ్డులో ఉన్న వ్యవసాయ మార్కెట్ కు ఉమ్మడి జిల్లా నుండి సీజన్లో పెద్ద ఎత్తున ధాన్యం, పశువుల విక్రయాలు జరిగేవి. ఆ మార్కెట్ చాలీచాలకుండా ఉ ండటంతో దాదాపు రెండు దశాబ్దాల క్రితం అవంతిపురం గ్రామం వద్ద అన్ని సౌకర్యాలతో వ్యవసాయ

మిగతా 3లో..

# కోతుల బీభత్సం..

## వెంటపడి కరుస్తున్న వైనం

- ఇళ్లలోకి చొరబడి వస్తువుల అపహరణ
- భయందోళనలో ప్రజలు
- నియంత్రణ కోసం చర్యలు చేపట్టాలి

మండలంలోని దేవలమ్మ నాగారం లో తీవ్రమైన కోతుల బెడద నెలకొంది. కొన్ని నెలలుగా పదుల సంఖ్యలో గ్రామ ప్రజలకు కోతుల వల్ల పలువురికి గాయాల పాలయ్యారు. అయినప్పటికి ఏ అధికారి కూడా కోతుల నివారణకు చర్యలు తీసుకోక పోవడం గమనార్హం. గ్రామంలో పాఠశాలకు వెళ్లే విద్యార్థులు వెళ్తున్న క్రమంలో కోతుల గుంపులు దాడులు చేస్తున్నాయి. వ్యవసాయ కూలీ పనులకు వెళ్తున్న వారిపై కోతులు దాడి చేస్తుండటంతో పనులకు వెళ్ళేందుకు తీవ్రమైనా భయాం దోళనకు గురవుతున్నారు.



చౌటుప్పల్ డిసెంబర్ 1:( ప్రజా జ్యోతి )
**ఇళ్లలోకి చొరబడి వస్తువుల అపహరణ..**
అడవిలో జీవించాల్సిన కోతులు ఊర్లమీద పడుతున్నాయి. అటవీ ప్రాంతాలు రోజురోజుకు తగ్గిపోవడం వాటికి అడవిలో ఆహారం లభించకపోవడంతో గ్రామాల్లోకి వస్తున్నాయి. గుంపులుగుంపులుగా కాలనీలలో సంచరిస్తూ వీరంగం సృష్టిస్తున్నాయి. ఇళ్లలో తయారు చేసుకున్న భోజనలతోపాటు పప్పు దినుసులు పట్టుకెళుతున్నాయి. కిరణా షాపులు, పండ్ల దుకాణాలదారులు తీవ్రఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. షాపులోని

మిగతా 2లో..

# రైతులకు తీపి కబురు

మొదటిపేజీ తరువాయి..

నాలుగో విడత రుణమాఫీ కి సంబంధించి ఆదివారం జాబితాను సిద్ధం చేసి విడుదల చేసింది.మొదటి విడతగా జిల్లా వ్యాప్తంగా 99,839 మంది రైతులకు 579.14 కోట్ల రుణమాఫీ చేసినటువంటి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రెండో విడతగా 54551 మంది రైతులకు 632.92 కోట్లు మాఫీ చేసింది. ఆ తర్వాత మూడో విడత 33804 మంది రైతులకు 55.92 కోట్లు రుణమాఫీ చేసి నిలిపివేసింది. అయితే మిగిలిన వాళ్లకి పూర్తిస్థాయిలో రుణమాఫీ కాలేదని రైతులు ఆందోళన చేసిన నేపథ్యంలో ఎన్నో అరకోరల మధ్య రాష్ట్ర ప్రభుత్వం ఆదివారం మరో విడతగా రైతుల పేర్లను విడుదల చేస్తూ రుణమాఫీ చేస్తున్నట్లు ప్రకటించింది. నాలుగో విడతలో నల్లగొండ జిల్లాలో 21432 మంది రైతులకు 236.90 కోట్ల రుణాలను మాఫీ చేస్తున్నట్లు ప్రకటించింది. అయితే నాలుగో విడత తో రైతులందరికీ రుణమాఫీ అవుతుందా లేదా అనే దానిపై త్వరలోనే స్పష్టత రానుంది. దీనికి సంబంధించి జిల్లా వ్యవసాయ అధికారులతో పాటు బ్యాంకు సిబ్బంది కూడా లిస్టు అందింది.

# సామాజిక సేవా కార్యక్రమాలకు బ్రాండ్ అంబాసిడర్స్ కోమటిరెడ్డి బ్రదర్స్

మొదటిపేజీ తరువాయి..

పేద విద్యార్థుల చదువుకు సహకారం అందిస్తూ వారిలో తన కొడుకుని చూసుకుంటున్నాడని పేర్కొన్నారు.ఆపదలో ఉన్న వారికి సహాయం అందించడంలో కోమటిరెడ్డి బ్రదర్స్ మంచి మనసున్న మహోన్నత వ్యక్తులని కొనియాడారు. పేద విద్యార్థుల ఉన్నత విద్యకు, క్రీడాకారులను ప్రోత్సహిస్తూ అనేక సామాజిక సేవా కార్యక్రమాలు చేపడుతూ సేవకు మారుపేరుగా నిల్చారని అన్నారు.ప్రతీక్ ఫౌండేషన్ ద్వారా వారు చేపడుతున్న







సేవా కార్యక్రమాలు ఎంతో మంది పేదలకు, పేద విద్యార్థులకు ఎంతగానో ఉపయోగపడుతున్నాయని పేర్కొన్నారు. ఎంబిబిఎస్ విద్యార్థులతో పాటు ఉన్నత విద్యకు ఆర్థిక సహకారం అందించడంలో వారిది గొప్ప వ్యక్తిత్వం అని అన్నారు. పేదలకు సహాయం అందించడంలో వారికి రాష్ట్రవ్యాప్తంగా మంచి పేరు ఉందని తెలిపారు. నల్గొండ మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ క్రీడలు మానసిక ఉల్లాసానికి, దేహ దారుఢ్యానికి ఎంతో ఉపయోగపడతాయని అన్నారు.మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి ప్రతి సంవత్సరం క్రికెట్ టోర్నమెంట్ ను నిర్వహిస్తూ క్రీడాకారులకు అండగా నిలుస్తున్నాడని అన్నారు. పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గుమ్ముల మోహన్ రెడ్డి మాట్లాడుతూ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి మొదటి నుంచి క్రీడలను ప్రోత్సహిస్తూ క్రీడాకారులకు అండగా నిలుస్తున్నాడని అన్నారు. ప్రతీక్ ఫౌండేషన్ ద్వారా చదువుకునే ఎంతో మంది పేద విద్యార్థులకు ఆర్థిక చేయుతనందిస్తున్నాడని పేర్కొన్నారు.

కాగా, ఈ క్రికెట్ టోర్నమెంట్ లో పాల్గొనడానికి వివిధ ప్రాంతాల నుంచి క్రికెట్ జట్లు రావడంతో విశేష స్పందన లభించింది.

నల్గొండ మున్సిపల్ వైస్ చైర్మన్ అబ్బగోని రమేష్ గౌడ్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ జూకూరి రమేష్, నల్లగొండ మాజీ జడ్పిటిసి వంగూరి లక్ష్మయ్య, కౌన్సిలర్లు, క్రికెట్ ఆర్గనైజర్స్, కాంగ్రెస్ పార్టీ నాయకులు కేసాని వేణుగోపాల్ రెడ్డి, ఆంగోతు ప్రదీప్ నాయక్, బోనగిరి ప్రభాకర్, ముత్తినేని నాగేశ్వరరావు, జూలకంటి శ్రీనివాస్, ఆలకుంట్ల మోహన్ బాబు,బొజ్జ శంకర్, ఇంతియాజ్, బోగరి ఆనంద్, ఏర్పుల రవి, ఆమేద్, చిన్నాల జానయ్య, మధుసూదన్ రెడ్డి, పున్న గణేష్, ఎడ్ల శ్రీనివాస్, గోగుల శ్రీనివాస్, కత్తుల కోటి, జూలకంటి సైదిరెడ్డి, నాళ్ల వెంకటేశ్వర్లు, పారేపల్లి శ్రీనివాస్, ఏడుదొడ్ల వెంకట్రామిరెడ్డి, అల్లి సుభాష్ యాదవ్, పిల్లి రమేష్ యాదవ్, ముత్తినేని శ్యామ్,ఎండి ఖలీల్, నంద్యాల వీర బ్రహ్మానందరెడ్డి, గుండగోని సాయి, వజ్జ రమేష్, గాలి నాగరాజు, మామిడి కార్తీక్, పేర్ల ఈశ్వర్, మహమ్మద్, కంచర్ల ఆనంద్ రెడ్డి, పాదం అనిల్, ఏర్పుల శ్రవణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## కోదాడ మైనార్టీ గురుకుల పాఠశాలను ను ఆకస్మికంగా తనిఖీ చేసిన విద్యా కమిషన్ బృందం

మొదటిపేజీ తరువాయి..

కమిషన్ సందర్శిస్తుందని విద్యా కమిషన్ సభ్యులు చారుగొండ వెంకటేష్ అన్నారు. ఆదివారం కోదాడ పట్టణంలోని మైనార్టీ గురుకుల పాఠశాలను సూర్యాపేట జిల్లా విద్యాశాఖ అధికారి అశోక్, ఆర్డిఓ సూర్యనారాయణ తో కలిసి పరిశీలించారు. ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం నాణ్యమైన విద్యను అందించేందుకు ప్రభుత్వ పాఠశాలలు గురుకుల విద్యాసంస్థల్లో స్థితిగతులను అధ్యయనం చేసేందుకు విద్యా కమిషన్ను నిర్దేశించిందని ప్రభుత్వ ఆదేశాల మేరకు స్థితిగతులను పరిశీలించి వాటిని మెరుగుపరిచి విద్యార్థులకు నాణ్యమైన విద్యను హాస్టల్ వసతి భోజనాన్ని అందించేందుకు కృషి చేస్తామన్నారు. ఈ సందర్భంగా వేతనాలు పెంచాలని పాఠశాలలోనే కార్మికులు విద్యా కమిషన్కు వినతి పత్రం









పాఠశాలలో భౌతిక వసతులు తరగతి గదులు విద్యా బోధన విద్యార్థుల్లో ఉన్న ప్రమాణాలు పాఠశాల హాస్టల్ భవనం కిచెన్ రూమ్ డైనింగ్ హాలు భోజనం నాణ్యత మెనూ వివరాలు తదితరా అంశాలను సమగ్రంగా తనిఖీ చేశారు. హాస్టల్లో ఉన్న సమస్యలను విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం అందజేశారు. రోజు ఒకే రకమైన పండును ఇస్తున్నారని విద్యార్థులు కమిషన్ సభ్యులకు తెలపగా రోజుకో రకమైన పండును ఇవ్వాలని ప్రిన్సిపాల్ ను ఆదేశించారు .ఈ కార్యక్రమంలో కోదాడ మండల విద్యాధికారి సలీం షరీఫ్, సూర్యాపేట విద్యాశాఖ సెక్టోరియల్ అధికారి జనార్ధన్ శ్రావణ్ కుమార్, ప్రిన్సిపాల్ మాధురి శర్మ, ఉపాధ్యాయులు ఉన్నారు.

# కోతుల బీభత్సం..

మొదటిపేజీ తరువాయి..

వస్తువులకు రక్షణగా జాలీలను ఏర్పాటు చేసుకుంటున్నారు. కోతుల బెడతతో పెంకుటిళ్లులు ధ్వంసం అవుతున్నాయి. అరుబయట ఎండబెట్టిన పప్పు దినుసులు ఇతర ఆహార పదార్థాలను వదలటంలేదు. ఇళ్లలో ఉన్న మామిడి, జామ, బొప్పాయి ఇతర పండ్లచెట్లు, కూరగాయాల చెట్లను సైతం వదలకుండ ధ్వంసం చేస్తున్నాయి.

**భయందోళనలో ప్రజలు..**

కోతుల బెడద రోజురోజుకు ఎక్కువ కావడంతో గ్రామ ప్రజలు భయందోళనలకు గురవుతున్నారు. ఇళ్లలో చొరబడి వీరంగం సృష్టిస్తున్న కోతులను తరిమే ప్రయత్నంలో అవి ప్రజలపై దాడులకు దిగుతున్నాయి. కొన్ని సందర్భలలో కోతి కాటుకు గురై ఆస్పత్రుల చుట్టూ తిరగాల్సిన పరిస్థితులు ఉత్పన్నమవుతున్నాయి. మిద్దెల మీద గుంపులుగుంపులుగా ఒకచోట చేరి వచ్చి పోయే వారిపై దాడి చేస్తున్నాయి. కోతుల బెడద తీవ్రం కావడంతో కొంత మంది టపాసులు, పెద్ద శబ్దాలు చేసి వాటిని తరిమి వేస్తున్నారు.

**నియంత్రణ కోసం చర్యలు చేపట్టాలి..**

కోతుల నియంత్రణకు అధికారులు తగిన చర్యలు చేపట్టాలని ప్రజలు కోరుతున్నారు. కోతులను బందించి అటవీ ప్రాంతాలకు తరలించాలని డిమాండ్ చేస్తున్నారు. కోతుల వల్ల చాలా ఇబ్బందులు ఎదురోవాల్సివస్తుందని వాటి నియంత్రణ కోసం ప్రత్యేక నిధులు కేటాయించి కోతుల బారి నుంచి రక్షణ కల్పించాలని పలువురు డిమాండ్ చేస్తున్నారు. సంబంధిత అధికారులు దృష్టి సారించి కోతుల బెడద నుంచి విముక్తి చేయాలని కోరుతున్నారు.

**కోతులతో ఇబ్బందులు పడుతున్నాం :**
**– పులిగిల్ల రామాచారి. దేవలమ్మ నాగారం**



కోతులతో తీవ్ర ఇబ్బందులు ఎదు–రవుతున్నాయి. ఇళ్లలోకి చొరబడి వస్తువులను చిందర వందరగా పడేసి వీరంగం సృష్టిస్తున్నాయి. పప్పు దినుసులు, ఆహార పదర్థాలు, కూరగాయలను ఎత్తుకెలుతున్నాయి. వీటిని తరిమేందుకు ప్రయత్నిస్తే అవి దాడులకు దిగుతున్నాయి. అధికారులు వెంటనే నియంత్రణ చర్యలు చేట్టాలి.

**అధికారులు చర్యలు తీసుకోవాలి :**
**– సిలువేరు రమేష్.**
**దేవలమ్మ నాగారం**



కోతుల నియంత్రణకు అధికారులు చర్యలు తీసుకోవాలి. కోతుల బెడద రోజురోజుకు తీవ్రరూపం దాల్చుతోంది.

కోతులు దాడులకు పాల్పడుతున్నాయి. వెంటనే వాటిని అటవీప్రాంతంలో వదిలిపెట్టే చర్యలు చేపట్టాలి.



ప్రజాజ్యోతి

సోమవారం, 02 డిసెంబర్ 2024

# “అ”పూర్వ సమ్మేళనం

## బాల్య జీవితం చాలా గొప్పది

భూదాన్ పోచంపల్లి, డిసెంబర్ 01 (ప్రజాజ్యోతి) పట్టణ కేంద్రంలోని జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల 2006-07 (10వ తరగతి బ్యాచ్) విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం అపూర్వంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గురువులను శాలువాతో ఘనంగా సన్మానించి మెమెంటోలు అందజేశారు. ఈ



కార్యక్రమంలో నాటి విద్యార్థులు ఎస్ఎస్సి బాల్య జీవితం చాలా గొప్పదని ఉన్నత విద్య అభ్యసించడానికి ఇదే ఆధారమని పాఠశాల మధుర జ్ఞాపకాలను తరగతి గది పాఠ్యాంశాల అనుభవాలను గుర్తు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు దేవరకొండ అశోక్, ఏలే ఉమాశంకర్, దోర్నాల శ్రీనివాస్, దేవరకొండ దయాకర్ పూర్వ విద్యార్థులు రజిని,లలిత,శోభ, శ్రీలత,శ్రీవాణి, కవిత, ఝాన్సీ,సౌజన్య,స్వాతి, శ్వేత,తేజ, లక్ష్మి, భవాని, నాజియా,సరిత తదితర పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.

# న్యాయ చట్టాలపై ప్రజలు అవగాహన కలిగి ఉండాలి-నల్లగొండ జిల్లా స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఎంసీ కొటి రెడ్డి

నిడమానూరు, డిసెంబర్ 01(ప్రజాజ్యోతి): న్యాయ చట్టాలపై ప్రజలు అవగాహన కలిగి ఉండాలని ఉమ్మడి నల్లగొండ జిల్లా స్థానిక సంస్థల ఎమ్మెల్సీ మంకెన చిన్న కొటి రెడ్డి అన్నారు.







ఆదివారం నిడమనూరు మండల కేంద్రంలో నిర్మిస్తున్న కోర్టు నూతన భవనాన్ని ప్రదాన న్యాయమూర్తి నాగరాజుతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా నాణ్యతా ప్రమాణాలు పాటిస్తు సకాలంలో కోర్టు భవన పనులు పూర్తి చేయాలని సబందిత కాంట్రాక్టర్లను ఆదేశించారు. ముందుగా కోర్టుకు వచ్చిన ప్రదాన న్యాయమూర్తికి ఎమ్మెల్సీ మొక్క అందజేసి స్వాగతం పలికారు. ఈకార్యక్రమంలో ఇంచార్జీ సీనియర్ సివిల్ జడ్జీ సుమబాల, బార్ అసోసియేషన్ న్యాయవాదులు మువ్వ అరుణ్ కుమార్, బోల్లం శ్రీనివాస యాదవ్, పుల్లారెడ్డి, వలసాని నాగరాజు, వినోద్, పొదిల శ్రీనివాస్. మేఘారెడ్డి, గోచాల వెంకట్ రెడ్డి, మట్టయ్య, జయమ్మ, స్వర్ణలత, లలిత, కోటేశ్వర్ రెడ్డి, బీఎన్ఎస్ఈజు,కోర్టు సిబ్బంది, తదితరులు ,పాల్గోన్నారు.

# ప్రజా సమస్యలపై సిపిఎం బలమైన పోరాటాలు

## నేటి నుంచి సీపీఎం జిల్లా 21 వ మహాసభలు

## బహిరంగ సభ కు వేలాదిగా తరలిరావాలి

## - జిల్లా కార్యదర్శి ముదిరెడ్డి సుధాకర్ రెడ్డి

మిర్యాలగూడ, డిసెంబర్ 01,( ప్రజాజ్యోతి ): జిల్లా సమగ్ర అభివృద్ధి కోసం భవిష్యత్తులో బలమైన పోరాటాలు నిర్వహిస్తామని సిపిఎం జిల్లా కార్యదర్శి ముదిరెడ్డి సుధాకర్ రెడ్డి అన్నారు. ఆదివారం స్థానిక సిపిఎం కార్యాలయంలో ఆయన విలేకరుల



సమావేశంలో మాట్లాడారు. జిల్లాలో అన్ని వర్గాల ప్రజలు అనేక సమస్యలు ఎదుర్కొంటున్నారని వాటి పరిష్కారం కోసం ప్రజా ఉద్యమాలు చేస్తామన్నారు. దీనికోసం మిర్యాలగూడలో జరిగే సిపిఎం 21వ జిల్లా మహాసభలు వేదిక కాబోతున్నాయని తెలిపారు. గత మూడు సంవత్సరాల కాలంలో ప్రజా సమస్యలపై అనేక ఉద్యమాలు నిర్వహించామని, పాదయాత్ర చేపట్టామని తెలిపారు. పెండింగ్ ప్రాజెక్టు పూర్తి చేయాలని ప్రాజెక్టుల సందర్శన చేపట్టామని చెప్పారు. జిల్లాలో పెండింగ్లో ఉన్న డిండి ఎత్తిపోతల పథకాన్ని వెంటనే పూర్తి చేయాలని డిమాండ్ చేశారు.గతంలో సిపియం పార్టీ ఆధ్వర్యంలో చేసిన పోరాటాలు ప్రజా ఉద్యమాలపై సుదీర్ఘంగా చర్చించి ప్రజా సమస్యల పరిష్కారం కోసం భవిష్యత్తు ప్రజా ఉద్యమాలు చేపడతామని తెలిపారు.

నేడు మిర్యాలగూడలో జరిగే సిపిఎం మహాప్రదర్శన,భారీ బహిరంగ సభకు జిల్లా నలుమూలల నుండి అన్ని వర్గాల ప్రజలు భారీగా తరలిరావాలని సుధాకర్ రెడ్డి పిలుపునిచ్చారు. సుమారు 10 నుంచి 15 వేల మందితో ఈ బహిరంగ సభ నిర్వహిస్తామ న్నారు. దీనికిగాను అన్ని ఏర్పాటు పూర్తి చేశామన్నారు. ఈ బహిరంగ సభకు సిపిఎం పొలిట్ బ్యూరో సభ్యులు బివి రాఘవులు కేంద్ర కమిటీ సభ్యుడు చెరుపల్లి సీతారాములు,రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జూలకంటి రంగారెడ్డి, పోతినేని సుదర్శన్, మల్లు లక్ష్మి హాజరవుతున్నట్లు తెలిపారు, 3, 4 తేదీలలో స్థానిక బృందావన్ గార్డెన్ లో ప్రతినిధుల మహాసభ జరుగుతుందని సుమారు 600 మంది ప్రతినిధులు ఈ మహాసభలో పాల్గొంటారని తెలిపారు.తెలంగాణ సాయుధ పోరాట యోధులు సీనియర్ నాయకులు పెన్నా అనంతరామ శర్మ నగర్లో ఈ మహాసభలు జరుగుతున్నాయని తెలిపారు. బహిరంగ సభకు అనువర్గాల ప్రజలు పెద్ద ఎత్తున తరలిరావాలని కోరారు ఈ సమావేశంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు తుమ్మల వీరారెడ్డి, నారి ఐలయ్య, డబ్బికార్ మల్లేష్, జిల్లా కమిటీ సభ్యులు వీరేపల్లి వెంకటేశ్వర్లు, రవి నాయక్, డాక్టర్ మల్లు గౌతమ్ రెడ్డి, భవాండ్ల పాండు, శశిధర్ రెడ్డి, ఎస్ ఎఫ్ ఐ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు మహేష్ కమ్మంపాటి శంకర్, నాయకులు రొండి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# నిండా నిర్లక్ష్యమే..


మొదటిపేజీ తరువాయి..

మార్కెట్ యార్డ్ నిర్మాణం జరిగింది. ఇక్కడ ప్రతి శని, మంగళవారాలలో సంత నిర్వహించడం తో రెండు తెలుగు రాష్ట్రాల నుండి, తెలంగాణలోని ఇతర జిల్లాల నుండి పెద్ద ఎత్తున రైతులు చేరుకొని పశువుల క్రయ విక్రయాలు కొనసాగిస్తూ ఉంటారు.ప్రతి ఏడాది లక్ష్యానికి మించి ఆదాయం సమకూరుతుంది. 2023 - 24 ఆర్థిక సంవత్సరంలో మార్కెట్ ఫీజు వసూలు లక్ష్యం 2905 లక్షలు గా అనుకున్నప్పటికీ 3106.84 లక్షల మార్కెట్ ఫీజు వసూల్ అయినట్లు అధికారులే పేర్కొంటున్నారు. కాగా గతంలో రైతుల కోసం లక్షల రూపాయల నిధులతో తాగునీటి కుళాయిలు, మరుగుదొడ్లు, పశు వుల కోసం నీటి తొట్ల నిర్మాణం చేపట్టినప్పటికీ సరైన ఆలనా పాలనా లేక నిరుపయోగంగా మారిపోయాయి. ఆదాయ లక్ష్యాలపై దృష్టి సారించే అధికారులు కనీస సౌకర్యాల ఏర్పాట్లు మాత్రం నిర్లక్ష్యం వహిస్తున్నారని రైతులు ఆరోపణలు వ్యక్తం చేస్తున్నారు. దీనికి తోడు ఏడాదికాలంగా పాలకవర్గం లేకపోవడంతో అజమాయిషి కరువై పూర్తి నిర్లక్ష్యం వహిస్తున్నారు.



సుదూర ప్రాంతాల నుంచి వచ్చిన రైతులు ముఖ్యంగా మహిళా రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. కొద్ది రోజుల క్రితం ప్రభుత్వం ఇదే మార్కెట్ యార్డులో ధాన్యం కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేయడంతో పెద్ద ఎత్తున ధాన్యం తో మార్కెట్ యార్డుకు వచ్చిన రైతులు వసతుల లేమితో ఇబ్బందులు పడుతున్నామని, ఇప్పటికైనా అధికారులు తాగునీటి సౌకర్యం, మరుగుదొడ్ల మ-రమ్మత్తులు చేయించి రైతులకు అందుబాటులోకి తేవాలని, పశువుల కోసం నీటి రొట్టెల ఏర్పాటు చేయాలని కోరుతున్నారు.







# గురు దక్షిణ తీర్చుకున్న శిష్యులు

## ఆపత్కాలంలో ఉపాధ్యాయుడి కుటుంబానికి ఆర్థిక సహాయం చేసిన ఉద్యోగులు

మిర్యాలగూడ, డిసెంబర్ 01,( ప్రజాజ్యోతి ): తమకు విద్యాబుద్ధులు నేర్పి, జీవితంలో ఉద్యోగులుగా స్థిరపడేందుకు తోడ్పాటు అందించిన గురువు కుటుంబానికి ఆపత్కాలంలో అండగా నిలబడి దక్షిణ చెల్లించుకున్నారు నాటి శిష్యులు.. నేటి ఉద్యోగులు. మిర్యాలగూడ మండలంలోని లావుడి తండాకు చెందిన మలిగిరెడ్డి నారాయణరెడ్డి ఉపాధ్యాయుడిగా మంచి పేరుంది. గతంలో అయన చనిపోగా ఇటీవల ఆయన భార్య సీతారాములమ్మ కూడా చనిపోవడంతో ఆయన వద్ద విద్యాభ్యాసం నేర్చుకొని ప్రస్తుతం డాక్టర్లుగా ఉపాధ్యాయులుగా వివిధ హెూదాల్లో ఉద్యోగులుగా ఉన్న ఆయన శిష్యులు పరిస్థితి తెలుసుకొని ఆదివారం ఆయన ఇంటికి వెళ్లి పరామర్శించి కుటుంబసభ్యులకు 70 వేల నగదు ఆర్థిక సహాయం అందజేశారు. తమలాంటి వారికి ఎంతో మందికి విద్యాబుద్ధులు నేర్పి, జీవితంలో స్థిరపడేలా ప్రోత్సాహం అందించిన గురువు కు దక్షిణగా తమ వంతు సహాయం చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో లావుడి జగన్, గోవిందు , డిఎల్ రవీందర్, డాక్టర్ బాలాజీ, సేత్య, హరి, ఉపాధ్యాయులు సైదా, ప్రొఫెసర్ డాక్టర్ నరసింహ, కానిస్టేబుల్ సూర, వీర తదితరులు పాల్గొన్నారు.



## బిఆర్ఎస్ కు భారీ షాక్

చింతలపాలెం డిసెంబర్ 1 (ప్రజా జ్యోతి) : స్థానిక సంస్థలు ఎన్నికల జోరు మొదలవుతున్న వేళ చింతలపాలెం మండలంలో బిఆర్ఎస్ కు భారీ షాక్ తగిలింది. మలిదశ ఉద్యమ నాయకులు, డిసిసిబి డైరెక్టర్ వేములూరి రంగాచారి ఆదివారం నీటిపారుదల శాఖ, పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. తెలంగాణ మలిదశ ఉద్యమంలో హుజూర్ నగర్ తెలంగాణ జేఏసీ చైర్మన్ గా అనేక కార్యక్రమాల్లో పాల్గొని తదనంతరం బిఆర్ఎస్ పార్టీలో నియోజకవర్గ వ్యాప్తంగా ముఖ్య భూమిక పోషించారు. గత కొంత కాలంగా బిఆర్ఎస్ పార్టీ లో తీసుకుంటున్న నిర్ణయాలకు అసంతృప్తికి గురైన ఆయన ఈ నిర్ణయం తీసుకున్నట్లుగా



తెలుస్తుంది. హైదరాబాదులోని ఉత్తమ్ కుమార్ రెడ్డి నివాసంలో వేములూరి రంగాచారి కు కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా మంత్రి ఉత్తమ్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీని మరింత బలోపేతం చేయాలని, స్థానిక సంస్థల్లో అత్యధిక స్థానాల్లో గెలుపొంది నియోజకవర్గ వ్యాప్తంగా క్లీన్ స్వీప్ చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ నంది రెడ్డి ఇంద్రారెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి దేవి రెడ్డి లక్ష్మారెడ్డి, మందా ప్రసాద్, జి రాముడు, నాగార్జున రెడ్డి, అంజి రెడ్డి, లావుడ్యా కొట్యా, బాలు, రాజు, మహేష్, షేక్ షబ్బీర్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా అమరవీరుడు పోలీస్ కిష్టయ్య వర్ధంతి వేడుకలు

భూదాన్ పోచంపల్లి, డిసెంబర్ 01 (ప్రజాజ్యోతి)



పట్టణ కేంద్రంలో తెలంగాణ రాష్ట్ర సాధన మలి ఉద్యమ తొలి అమరవీరుడు పోలీస్ కిష్టయ్య ముదిరాజ్ 15వ వర్ధంతి వేడుకలు పురస్కరించుకుని మండల ముదిరాజ్ యువజన సంఘం ఆధ్వర్యంలో చిత్రపటానికి పూల మాల వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం ఆయన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు గుండ్ల భాస్కర్ ముదిరాజ్ జింకల బసవయ్య చిట్టి శ్రీనివాస్ జినుకల యాదగిరి ముదిరాజ్ చింతల రామచంద్రం వనం అశోక్ జింకల భాష వనం శ్రీనివాస్ జినుకల కుమార్ ముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు.

## ఆలేరులో పోలీస్ కిష్టయ్య వర్ధంతి

ఆలేరు, డిసెంబర్ 1 (ప్రజాజ్యోతి): మలిదశ ఉద్యమంలో ఆత్మబలిదానం చేసుకున్న కానిస్టేబుల్ కిష్టయ్య ముదిరాజ్ వర్ధంతి పురస్కరించుకొని ముదిరాజు సంఘం ఆధ్వర్యంలో ఆదివారం ఆలేరు పట్టణంలోని బస్టాండ్ సమీపంలో కిష్టయ్య చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ముదిరాజు ప్రభుత్వం ఎంప్లాయిస్ అసోసియేషన్ జిల్లా కోఆర్డినేటర్ బండారి ప్రసాద్ ముదిరాజ్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు కోసం ఎందరో బలి అవుతున్న సంఘటనలు చూసి పోలీస్ కిష్టయ్య తన చావుతోనైనా రాష్ట్రం వస్తుందని సంకల్పంతో స్వయంగా సర్వీస్ రెబాలులతో కాల్చుకొని ఆత్మబలియానం చేసుకున్న మహెూన్నత వ్యక్తి అని, కృష్ణయ్య వర్ధంతి డిసెంబర్ ఒకటిన ప్రభుత్వం అధికారికంగా నిర్వహించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఆలేరు ముదిరాజు సంఘం అధ్యక్షుడు పొన్నం బాలయ్య, మత్స్యశాఖ అధ్యక్షుడు శ్రీనివాస్, శివ, భాస్కర్, ఎల్లయ్య, సందీప్, శ్రీనివాస్ తదితరులు ఉన్నారు.



## కె ఆర్ ఆర్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఎయిడ్స్ పై అవగాహన కార్యక్రమం

కోదాడ టౌన్, డిసెంబర్ 1( ప్రజా జ్యోతి):
పట్టణంలో కె .ఆర్. ఆర్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఎన్.ఎస్.ఎస్(జాతీయ సేవా పథకం) విభాగం ఆధ్వర్యంలో "ప్రపంచ ఎయిడ్స్ నివారణ దినోత్సవం" నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా వాలంటీర్స్ కి ఎయిడ్స్ నివారణ పై అవగాహన నిర్వహించడం జరిగింది.

తెలుగు లెక్చరర్, ఎన్.ఎస్.ఎస్ ప్రోగ్రాం అధికారి వేముల వెంకటేశ్వర్లు మాట్లాడుతూ. ఎయిడ్స్ వ్యాధికి మందు లేదని, నివారణ ఒక్కటే మార్గమని, అందుకే ఎన్.ఎస్.ఎస్ వాలంటీర్స్ ప్రజలకు ఈ మహమ్మారిపై అవగాహన కలగజేయాలని, ఈ వ్యాధి బారిన పడిన వారిని సమాజం నుంచి దూరం చేయవద్దని వారిని ఆదరించాలని అన్నారు. వైద్యశాలలోకి వెళ్లినప్పుడు ఒకరు వాడిన సూదిని, సిరంజీ లను ఇంకొకరు వాడవద్దని, కలుషిత రక్తాన్ని ఆరోగ్యవంతులకు ఎక్కించవద్దని కోరారు. ఈ ఎయిడ్స్ వ్యాధి ఒకరి నుంచి ఇంకొకరికి సంక్రమిస్తుందని, శరీర ద్రవాల ద్వారా వ్యాప్తి చెందుతుందని అన్నారు.అలాగే ఎయిడ్స్ బారిన పడిన రోగులు మంచి ఆహారం తీసుకొని, ఆరోగ్య సూత్రాలను పాటిస్తే వారు వారి జీవిత కాలాన్ని కొంతకాలం పొడిగించుకోవచ్చు అని అన్నారు. ఈ వ్యాధిపై జాతీయ సేవా పథకం సామాజిక కార్యకర్తలు బ్యానర్ల ద్వారా, పోస్టర్ల ద్వారా, ప్రదర్శనల ద్వారా, ఉపన్యాసాల ద్వారా యువతలో చైతన్యం తీసుకురావాలని అన్నారు. తదనంతరం కళాశాల లైబ్రేరియన్ జి. నాగరాజు మాట్లాడుతూ యువత చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలని, డ్రగ్స్



కి అలవాటు పడటం వలన అసంకల్పిత పనులు చేసి ఎయిడ్స్ బారిన పడుతున్నారని అలా చేయవద్దని కోరారు. ఈ కార్యక్రమంలో జి.యాదగిరి, డి. ఎస్. రావు, దస్లి, వాలంటీర్స్ పాల్గొన్నారు.

## మహనీయుల విగ్రహాల గోడపత్రిక- కరపత్రాలు ఆవిష్కరణ

### - కౌన్సిలర్ కొంగరి కృష్ణ- మాజీ సర్పంచ్ దారెడ్డి మల్లారెడ్డి

భూదాన్ పోచంపల్లి, డిసెంబర్ 01 (ప్రజాజ్యోతి)
మున్సిపాలిటీ పరిధిలోని ముక్తాపూర్ లో విగ్రహ ప్రతిష్టాపన కమిటీ ఆధ్వర్యంలో



ఏర్పాటు చేస్తున్న జ్యోతిభా పూలే, డాక్టర్. బి.ఆర్ అంబేద్కర్, పోచంపల్లి మాజీ జడ్పీటీసీ స్వర్గీయ కొంగరి భాస్కర్ విగ్రహాల ప్రతిష్టాపన మహెూత్సవ గోడపత్రిక-కరపత్రాలను కౌన్సిలర్ కొంగరి కృష్ణ మాజీ సర్పంచ్ దారెడ్డి మల్లారెడ్డి గ్రామ పెద్దల సమక్షంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ డిసెంబర్ 6వ తేదీన మహనీయుల విగ్రహాలు ఆవిష్కరించడం జరుగుతుందని ప్రతి ఒక్కరూ విచ్చేసి విజయవంతం చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ మునుకుంట్ల భానుచంద్రం గౌడ్ కొండమడుగు ఎల్లమ్మ మైసయ్య విగ్రహ ప్రతిష్టాపన కమిటీ కన్వీనర్ కొండమడుగు రాజు విగ్రహ ప్రతిష్టాపన కమిటీ చైర్మన్ కొండమడుగు ఎల్లస్వామి చెన్నకేషవ దేవస్థానం మాజీ ఛైర్మన్ నక్కల రాజిరెడ్డి ఇట్టమోని నరేందర్ కొండమడుగు భీమయ్య సప్పిడి చంద్రశేఖర్ జక్కలి ఐలయ్య కారింగ్ శ్రీను అరుణోదయ సంఘం అధ్యక్షుడు మీసాల శ్రీను కొండమడుగు మల్లయ్య రామేశ్వర్ రోషన్ పవర్ యువజన సంఘం ప్రధాన కార్యదర్శి కొండమడుగు పాండు, మల్లేశం, స్వామి, భాస్కర్, శ్రీకాంత్ పోతగాళ్ల తరుణ్, భాను సభ్యులు గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## కోదాడలోఘనంగాతెలంగాణ తొలి అమరుడు పోలీస్ కృష్ణయ్య 15వ వర్ధంతి వేడుకలు.

కోదాడ టౌన్, డిసెంబర్ 1 (ప్రజా జ్యోతి):
తెలంగాణ తొలి అమరుడు పోలీస్ కృష్ణయ్య 15వ వర్ధంతి సందర్భంగా,



కోదాడ పట్టణంలో ఉన్న ఎల్ఐసి కార్యాలయం వద్ద, కోదాడ నియోజకవర్గ ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో, వర్ధంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కోదాడ పట్టణ సీఐ రాము ముఖ్యఅతిథిగా హాజరై, పోలీస్ కృష్ణయ్య చిత్రపటానికి పూల మాలలు వేసి, జ్యోతి ప్రజ్వలన చేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా కోదాడ ముదిరాజ్ సంఘం నాయకులు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర తొలి అమరుడు పోలీస్ కృష్ణయ్య వర్ధంతి, జయంతి వేడుకలను తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వమే అధికారికంగా చేపట్టాలని ఈ సందర్భంగా డిమాండ్ చేశారు. అలాగే తెలంగాణ రాష్ట్రంలో ముదిరాజులకు ఒక మంత్రి పదవి కూడా ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలో రావడానికి ముదిరాజులు ఎంతగానో కష్టపడ్డారని ఈ సందర్భంగా గుర్తు చేశారు. ఈ నేపథ్యంలో ముదిరాజులను గుర్తించి రానున్న స్థానిక సంస్థల్లో జనాభా తామాష ప్రకారం అన్ని పార్టీలలో అవకాశాలు కల్పించాలని తెలిపారు. అలాగే పోలీస్ కృష్ణయ్య వర్ధంతి కానీ, జయంతి కానీ, వచ్చేలోపు కోదాడలో ఎల్ఐసి కార్యాలయం వద్ద పోలీస్ కృష్ణయ్య విగ్రహాన్ని ఏర్పాటు చేస్తున్నట్లు ఈ సందర్భంగా తెలిపారు.



# స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి వ్యతిరేకంగా పనిచేస్తాం

## – మున్నూరు కాపులను మోసం చేసిన కాంగ్రెస్ ప్రభుత్వం

## –మున్నూరు కాపు సంఘం రాష్ట్ర అధ్యక్షులు కొండా దేవయ్య పటేల్

హుజూర్ నగర్, డిసెంబర్ 1 (ప్రజా జ్యోతి) : తెలంగాణ రాష్ట్రంలో మున్నూరు కాపులకు కార్పొరేషన్ ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చి మోసం చేసినందున స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి మున్నూరు కాపులు వ్యతిరేకంగా పనిచేస్తామని మున్నూరు కాపు సంఘం రాష్ట్ర అధ్యక్షులు కొండా దేవయ్య పటేల్ పేర్కొన్నారు. ఆదివారం హుజూర్ నగర్ లో మున్నూరు కాపు సంఘం



రాష్ట్ర ఉపాధ్యక్షులు జల్లేపల్లి వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో విలేకరులతో మాట్లాడుతూ తెలంగాణలో మున్నూరు కాపులకు కార్పొరేషన్ ప్రకటించిన ప్రభుత్వం అమలు చేయకుండా నిర్లక్ష్యం చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. మున్నూరు కార్పొరేషన్ బదులుగా సొసైటీ ఏర్పాటు చేసుకోవాలని కాంగ్రెస్ పార్టీ నాయకులు మున్నూరు కాపులకు చెప్పడం శోచనీయమన్నారు. తెలంగాణ వచ్చిన తరువాత పది సంవత్సరాలు పరిపాలించిన టిఆర్ఎస్ ప్రభుత్వం అన్యాయం చేసిందన్నారు. మళ్లీ ఇప్పుడు కాంగ్రెస్ పార్టీ కూడా మోసం చేసేందుకు ప్రయత్నిస్తుందన్నారు. అసెంబ్లీ ఎన్నికల ముందు కాంగ్రెస్ నాయకులు , ఐటి శాఖ మంత్రి శ్రీధర్ బాబు కాపు కార్పొరేషన్ ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చి, ఇప్పుడు అమలు చేయకపోవడం సరికాదన్నారు. కాపు కార్పొరేషన్ సంబంధించి జీవోను కూడా విడుదల ఎనిమిది నెలలు గడిచిన అమలు చేయకపోవడం అన్యాయం అన్నారు. టిఆర్ఎస్ ప్రభుత్వ మాదిరిగానే కాంగ్రెస్ పార్టీ కూడా మోసం చేశారని అన్నారు. గత అసెంబ్లీ ఎన్నికల్లో మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు మున్నూరు కాపుల ఆదుకుంటామని ప్రకటించారని తెలిపారు. తెలంగాణలో ఉన్నత స్థాయిలో ఉన్న వ్యక్తులు కూడా మున్నూరు కాపుల మోసం చేయడం అందరూ బాబు సమాజాన్ని మోసం చేయడమేమన్నారు. తెలంగాణలో మున్నూరు కాపులు 60 లక్షల మంది ఉన్నారని, వచ్చే ఎన్నికల్లో కాపులను మోసం చేసిన రాజకీయ పార్టీలకు బుద్ధి చెప్పాలని పేర్కొన్నారు. ముఖ్యంగా రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి తగిన బుద్ధి చెబుతామని హెచ్చరించారు. ఎమ్మెల్యే, ఎంపీ ముందు మున్నూరు కాపులకు హామీ ఇచ్చిన కాంగ్రెస్ పార్టీ పెద్దలు నిజ స్వరూపాన్ని బయటపెట్టి మోసం చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. అసెంబ్లీ ఎన్నికల్లో కూడా మున్నూరు కాపులకు ఎమ్మెల్యే టికెట్ల విషయాలు అన్యాయం చేశారని ఆవేదన చెందారు. గత అసెంబ్లీ ఎన్నికల్లో 22 మంది ఎమ్మెల్యేలు ఉండగా ఇప్పుడు అసెంబ్లీలో నలుగురు ఎమ్మెల్యేలు ఉన్నారని అన్నారు. ఆర్థికంగా, రాజకీయంగా మున్నూరు కాపులను అణగదొక్కేందుకు కాంగ్రెస్ పార్టీ ప్రయత్నిస్తుందని విమర్శించారు. జనాభా ప్రకారం ఎమ్మెల్యే, ఎంపీ ఎన్నికల్లో టికెట్లు కేటాయించకుండా కాపులను నిర్లక్ష్యం చేశారని అన్నారు. రాష్ట్రవ్యాప్తంగా 33 జిల్లాలలో మున్నూరు కాపు భవనానికి రెండు కోట్ల రూపాయల నిధులు మంజూరు చేయాలని, ప్రతి జిల్లాలో రెండు ఎకరాల స్థలం కేటాయించాలని డిమాండ్ చేశారు.

ఎన్నికల ముందు కాంగ్రెస్ పార్టీ మున్నూరు కాపులకు కాపు కార్పొరేషన్ ఏర్పాటు చేసి చైర్మన్లు నియమించి 3000 కోట్ల నిధులను మంజూరు చేస్తామని హామీ ఇచ్చి మోసం చేశారని అన్నారు. మున్నూరు కాపులకు కార్పొరేషన్ ఏర్పాటు చేసి నిధులు మంజూరు చేస్తేనే వారికే స్థానిక సంస్థల ఎన్నికల్లో మద్దతు ఇస్తామని స్పష్టం చేశారు. మున్నూరు కాపులు తెలంగాణలో రాజకీయ బలమైన శక్తిగా ఏర్పడాలని పిలుపునిచ్చారు. రాష్ట్రవ్యాప్తంగా 33 జిల్లాలలో కొత్త కమిటీలను ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. రాష్ట్రంలో పదవీకాలం పూర్తయిన జిల్లా కమిటీలను కొత్తగా ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్నూరు కాపు సంఘం గ్లోబల్ అసోసియేషన్ ఫౌండింగ్ మెంబర్ రజనీకాంత్, మున్నూరు కాపు సంఘం రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి కోల నాగేశ్వరరావు, లీగల్ సెల్ కన్వీనర్ ఊస రఘు, వుసా రవి, గాలి శ్రీనివాస్ నాయుడు, జిల్లా ఎన్నికల పరిశీలకులు చదల సత్యనారాయణ, వెంకటేశ్వర్లు, ధనంజయ నాయుడు, అంబటి నాగేశ్వరరావు, వుసా పురుషోత్తం, శ్రీనివాసు, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

# మాలల మహానాడు సింహగర్జన సభకు బయలుదేరిన మాలలు

నాంపల్లి, డిసెంబర్,01(ప్రజా జ్యోతి): సికింద్రాబాద్ పేరెడ్ గ్రౌండ్ లో శనివారం తలపెట్టిన మాల మహానాడు సింహగర్జన బహిరంగ సభను జయప్రదం చేయడానికి మండల కేంద్రంలో మాలలు ఆదివారం




గుర్రంపోడు రోడ్డు నుండి నాంపల్లి అంబేద్కర్ చౌరస్తా వరకు మండల కేంద్రంలో జై మాల జై భీమ్ , సాధిస్తాం సాధిస్తాం అంబేద్కర్ ఆశయాలను సాధిస్తాం అంటూ భారీ ర్యాలీ నిర్వహించి, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేశారు. అనంతరం మాలల మహానాడు ఆత్మగౌరవ సభకు హలో మాల, చలో హైదరాబాద్ మాలల ఐక్యత వర్ధిల్లాలి..నినాదంతో సింహగర్జన బహిరంగ సభకు భారీగా తరలి వెళ్లారు. ఈ కార్యక్రమంలో మాల మహానాడు మండల అధ్యక్షుడు గొల్లబోయిన వెంకటయ్య, ఉపాధ్యక్షుడు సల్వాది దేవయ్య, సీనియర్ నాయకులు, గౌరవ అధ్యక్షులు కోరే యాదయ్య, అమరవీరుల ఆశయ సాధన సమితి రాష్ట్ర అధ్యక్షుడు కోరే సాయిరాం, త్రివేణి సంగం సొసైటీ అధ్యక్షులు ఈదశేఖర్, మాజీ ఎంపిటిసి కోరే ప్రమీల మురళి, సిపిఐ నాయకులు గిరి స్వామి, అడ్వకేట్ లు కోరే కిషన్, శ్రీను నాయకులు చెన్నకేశవులు, వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.

# బావిలో పడి ఈత రాక మృతి చెందిన విద్యార్థి

అనంతగిరి డిసెంబర్ 1 ( ప్రజా జ్యోతి) బావిలో పడి ఈత రాక విద్యార్థి మృతి చెందిన ఘటన మండల పరిధిలోని శాంతినగర్ గ్రామ శివారులో ఉన్న వ్యవసాయ బావి వద్ద చోటుచేసుకుంది. గ్రామస్తులు , విద్యార్థులు తెలిపిన వివరాల ప్రకారం..







మృతి చెందిన వ్యక్తి గూగులోతు తిరుమలేష్ వయసు 16సం"లు చింత్రియాల మండలం నక్కలగూడెం తండా గ్రామానికి చెందిన వ్యక్తి అన్నారు. ఇతను శాంతినగర్ గ్రామంలో ఉన్న సమీకృత బాలుర హాస్టల్ లో ఉండి జడ్.పి.హెచ్.ఎస్ పాఠశాలలో పదో తరగతి చదువుతున్నట్లు తెలిపారు.ఆదివారం సెలవు రోజు కావడంతో హాస్టల్లో ఔట్సోర్సింగ్ టీచర్ గా పనిచేస్తున్న బత్తిని వీరబాబు అనే వ్యక్తి తన సొంత పొలంలో టేకు చెట్లు తొలగించడానికి తిరుమలేష్ ను, తరుణ్ అనే విద్యార్థులను వెంట తీసుకు వెళ్లినట్లు తెలిపారు. పొలం గట్ల పైన ఉన్న చెట్లు తొలగిస్తున్న సమయంలో కాలు జారీ బావిలో పడి విద్యార్థి తిరుమలేష్ మృతి చెందినట్లు తెలిపారు. ఈ విషయంపై పూర్తి వివరాలు తెలియాల్సి ఉన్నదని అన్నారు. మృతి చెందిన విద్యార్థిని ఫైర్ సిబ్బంది బావిలో నుంచి తీసి ప్రభుత్వ దావకానకు పోస్టుమార్ట్ నిమిత్తం తరలించినట్లు తెలిపారు.

# మాదిగల మహా గర్జన కరపత్ర ఆవిష్కరణ

## జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ బాలెంల పరుశురాములు మాదిగ

## అడ్డగూడూర్ మండల ఇంచార్జ్ ఇటికాల ఆంజనేయులు మాదిగ

అడ్డగూడూర్ డిసెంబర్ 1 (ప్రజా జ్యోతి) ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షులు మేడి పాపన్న సారథ్యంలో జనవరి 19న హైదరాబాదులో జరగబోయే మాదిగల మహా గర్జన సభకు సంబంధించిన కరపత్రాన్ని ఆవిష్కరించిన ఎమ్మార్పీఎస్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ బాలెంల పరుశరాములు మాదిగ అడ్డగూడూరు మండల ఇంచార్జ్ ఇటికాల ఆంజనేయులు మాదిగ కరపత్ర ఆవిష్కరణ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ మాదిగల న్యాయప్రదమైన ఏబిసిడి వర్గీకరణ అమలు చేయాలంటూ ఈ దేశ అత్యున్నత న్యాయస్థానం సుప్రీంకోర్టు తీర్పునివ్వడం జరిగినది కానీ ఈ రాష్ట్రంలో మాలలు తమ అధికార బలంతో వర్గీకరణ అడ్డుకోవడం జరుగుతుంది కానీ మేము మాల సోదరులను కోరేధిఒక్కటే ఏబిసిడి వర్గీకరణ చేసుకొని అన్నదమ్ములు లాగా కలిసి ఉందాం మిత్రులారా కానీ మీరు వక్రబుద్ధితో ఏబిసిడి వర్గీకరణ అడ్డుకుంటే మా మాదిగ బిడ్డలమంతా ఏకమై మీకు తగిన గుణపాఠం చెబుతామని హెచ్చరిస్తున్నాం ఏది ఏమైనా ఏబిసిడి వర్గీకరణ కోసం మేడి పాపన్న గారి సారథ్యంలో జనవరి 19న హైదరాబాద్ లో జరగబోయే భారీ బహిరంగ సభ ద్వారా మన మాదిగల ఐక్యత ను సత్తాచాటి చెప్పవలసిన సమయం ఆసన్నమైంది మాదిగ జాతి బిడ్డలంతా ఏకమై వర్గీకరణ సాధించేవరకు అహర్నిశలు శ్రమించవలసిందిగా ప్రతి ఒక్క మాదిగ బిడ్డకు చేతులెత్తి నమస్కరిస్తున్నాము వర్గీకరణ అనేది మన కోసం కాకపోయినా మన పిల్లల భవిష్యత్తు కోసం ఉపయోగపడుతుంది కాబట్టి మనము దీన్ని



చాలెంజిగా తీసుకొని పోరాడవలసిన అవసరం ఉన్నది కాబట్టి మాదిగలంతా ఐక్యమై ఉద్యమించవలసిందిగా కోరుతున్నాం. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ ఆజీంపేట ఎమ్మార్పీఎస్ గ్రామ శాఖ అధ్యక్షుడు మంద మహేష్ వెల్దేవి గ్రామ శాఖ అధ్యక్షులు నీర్మల సందీప్ నీర్మల వెంకటేష్ కందుకూరి పరుశురాం. మహేష్ నాగార్జున సందీప్ బాబు ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# నేడు మండలంలో ఉత్తమ్ పర్యటన

## –మునగాల మండల అధ్యక్షుడు కొప్పుల జైపాల్ రెడ్డి.

మునగాల డిసెంబరు 01 ( ప్రజా జ్యోతి):– మునగాల మండలంలో పరువు అభివృద్ధి కార్యక్రమాలు శంకుస్థాపనలు చేయడానికి నీటిపారుదల మరియు పౌరసరఫరాల శాఖ మంత్రి కెప్టెన్ ఉత్తంకుమార్ రెడ్డి, కోదాడ ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి రెడ్డి పాల్గొననున్నట్లు మునగాల మండలం అధ్యక్షులు కొప్పుల జైపాల్ రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. మునగాల మండలం నుండి కాగిత రామచంద్రపురం వరకు 20 కోట్ల రూపాయలతో డబుల్ రోడ్డు నిర్మాణం, ఆకు పాముల నుండి రత్నవరం వరకు 16 కోట్ల రూపాయలతో డబుల్ రోడ్డు నిర్మాణం, ఆకు పాములలో నైపుణ్య అభివృద్ధి కేంద్రం (స్కిల్ డెవలప్మెంట్ సెంటర్) 10 కోట్ల రూపాయలతో నిర్మిస్తున్న అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన చేయడానికి పాల్గొంటున్నారని మండలంలోని మండల నాయకులు, గ్రామస్థాయి నాయకులు, మాజీ ప్రజా ప్రతినిధులు, గ్రామ శాఖ అధ్యక్షులు, కాంగ్రెస్ పార్టీ అభిమానులు, యూత్ కాంగ్రెస్ నాయకులు, అధిక సంఖ్యలో పాల్గొనాలని ఆయన కోరారు.



## సాంఘిక శాస్త్రం ఉపాధ్యాయుడు ఆంజనేయులుని సస్పెండ్

నిడమానూరు,డిసెంబర్ 01(ప్రజాజ్యోతి): నిడమనూరు మండల కేంద్రంలో టీఎస్ మోడల్ స్కూల్లో విధులు నిర్వహిస్తున్న సాంఘిక శాస్త్రం



ఉపాధ్యాయుడిగా విధులు నిర్వహిస్తున్న ఆంజనేయులు ను జిల్లా విద్యాశాఖ అధికారి సస్పెండ్ ఉత్తర్వులు జారీ చేశారు. ఈ మేరకు ఆదివారం జిల్లా విద్యాశాఖ అధికారి బొల్లారం బిక్షపతి మాట్లాడుతూ టీఎస్ మోడల్ స్కూల్లో విద్యార్థుల పట్ల అసభ్యకరంగా ప్రవర్తించాడనే ఆరోపణల నేపథ్యంలో ఆంజనేయులు సస్పెండ్ చేసినట్లు పేర్కొన్నారు. విద్యార్థుల సంక్షేమం విషయంలో నిర్లక్ష్యం వహించిన ప్రిన్సిపాల్ బురుగు నిర్మలకు షోకాజ్ నోటీసు జారీ చేసినట్లు తెలిపారు.

## విద్యుత్ షాక్ తగిలి మున్సిపల్ ఉద్యోగి మృతి

కోదాడ టౌన్, డిసెంబర్ 1( ప్రజా జ్యోతి): విద్యుత్ షాక్ తగిలి వ్యక్తి మృతి చెందిన సంఘటన కోదాడ పట్టణంలోని ఓరుగంటి అప్పయ్య వీధిలో ఆదివారం చోటుచేసుకుంది. స్థానికులు



తెలిపిన వివరాల ప్రకారం సయ్యద్ గౌస్ (48)స్థానిక మున్సిపాలిటీలో పంపు ఆపరేటర్ గా పనిచేస్తున్నాడు. రోజు వారి గా విధుల్లో భాగంగా వార్డులో వాటర్ రావడం లేదని ఫిర్యాదు చేయడంతో బాగు చేసేందుకు వెళ్లి పనుల నిమిత్తం మిషన్ తో పైపు కట్ చేస్తున్న క్రమంలో ప్రమాదవశాత్తు కరెంట్ షాక్ తగిలి అక్కడికక్కడే మృతి చెందాడు. మృతుని కుమారుడు కుతుబ్ ద్దీన్ పాషా ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు పట్టణ ఎస్ఐ తెలిపారు. విధి నిర్వహణలో ప్రాణాలు కోల్పోయిన మున్సిపల్ వర్కర్ కుటుంబాన్ని అన్ని విధాలుగా ఆదుకోవాలని మున్సిపల్ వర్కర్స్ యూనియన్ గౌరవ అధ్యక్షులు షేక్ నయీమ్ డిమాండ్ చేశారు.

## మిర్యాలగూడలో జరిగే బహిరంగ సభను జయప్రదం చేయండి

### -చింతపల్లి బయన్న

నార్కట్ పల్లి డిసెంబర్ 1( ప్రజా జ్యోతి): సిపిఐ(ఎం) జిల్లా మహాసభలు డిసెంబర్ 2.3.4 తేదీలలో మిర్యాలగూడలో జరుగుతున్నాయని డిసెంబర్ 2న మిర్యాలగూడలో ఎన్ ఎస్ పి గ్రౌండ్ లో భారీ బహిరంగ సభ మహా ప్రదర్శను జయప్రదం చేయాలని సిపిఐ(ఎం) మండల కార్యదర్శి చింతపల్లి బయన్న పిలుపునిచ్చారు. ఆదివారం నార్కెట్ పల్లి మండల కేంద్రంలో ఆ పార్టీ సమావేశం జరిగింది ఈ సందర్భంగా చింతపల్లి బయన్న మాట్లాడుతూ మిర్యాలగూడలో డిసెంబర్ 2న సిపిఎం ఆధ్వర్యంలో భారీ బహిరంగ సభ నిర్వహించడం జరుగుతుందని దీనికి ముఖ్య అతిథిగా పోలిట్ బ్యూరో సభ్యుడు, బీవీ రాఘవులు,రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం, కేంద్ర కమిటీ సభ్యులు చెరుకుపల్లి సీతారాములు, రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు జూలకంటి రంగారెడ్డి గారు హాజరవుతున్నారు.కావున మండల ప్రజలు ప్రతి గ్రామం నుండి కార్మికులు, కర్షకులు, రైతులు కూలీలు, పార్టీ సభ్యులు, సానుభూతిపరులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని కొరారు. మహాసభలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యల పై చర్చించనున్నారు ఈ కార్యక్రమంలో ఆ పార్టీ మండల కమిటీ సభ్యులు కొప్పు శ్రవణ్ ,దండు రవి, ఆమనగంటి ఐలయ్య , తదితరులు పాల్గొన్నారు.



## పథకాలపై అవగాహన కల్పిస్తున్న కళాజాత కళాకారులు

నిడమనూరు, డిసెంబర్ 01 (ప్రజాజ్యోతి): తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రజా ప్రభుత్వ సంక్షేమ పథకాలపై ఆదివారం





నిడమనూరు మండలంలోని పలు గ్రామాల్లో కళాకారుల బృందం కళాజాత కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, ఏకకాలంలో రుణమాఫీ, గృహాలకు ఉచిత కరెంటు వంటి తదితర పథకాలపై పల్లె పాటలతో కూడిన నృత్యాలు చేస్తు కళాజాత బృందం ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో గ్రామస్థులు ,తదితరులు, పాల్గోన్నారు.

## మృతురాలి కుటుంబానికి యువకులు ఆర్థిక చేయూత

### -స్థానిక యువకులు రూ. 45,000 అందజేత

నాంపల్లి, డిసెంబర్,01(ప్రజా జ్యోతి): మండల కేంద్రంలోని రాందాస్ తండా గ్రామానికి చెందిన మెగావత్ దొర్జీ అనారోగ్యంతో ఆదివారం మృతి



చెందారు. విషయం తెలుసుకున్న మరుక్షణం స్థానిక యువకులు మృతురాలి పార్థివ దేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అదేవిధంగా మృతురాలి కుటుంబ సభ్యులను పరామర్శించి, మనోధైర్యం కల్పించారు. అనంతరం కుటుంబ సభ్యులకు స్థానిక యువకులు ఒకటిగా కలిసి 45,000 రూపాయలు ఆర్థిక సాయం అందజేశారు. మృతురాలి కుటుంబ సభ్యులను ఆపదలో ఆదుకునే ఆపద్బాంధవుల అండగా ఉంటామని భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో స్థానిక యువకులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## దామరచర్ల మండలం వడ్డెర సంఘం నూతన అధ్యక్షుడిగా ఓర్సు బిక్షమయ్య

దామరచర్ల, డిసెంబర్ 01,( ప్రజాజ్యోతి ): దామరచర్ల మండలం టీఎస్ వడ్డెర సంఘం నూతన మండల అధ్యక్షుడిగా ఓర్సు బిక్షమయ్య ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. స్థానికంగా జరిగిన సమావేశంలో తెలంగాణ రాష్ట్ర వడ్డెర సంఘం అండ్ చారిటబుల్ ట్రస్ట్ రాష్ట్ర అధ్యక్షుడు శివరాత్రి అయిలమల్లు ఆదేశాల మేరకు



మిర్యాలగూడ నియోజకవర్గం సంఘ అధ్యక్షుడు కొరదాల నాగరాజు ఆధ్వర్యంలో నూతన కమిటీని ఎన్నుకున్నారు. ప్రధాన కార్యదర్శిగా దేరంగుల వెంకటేశ్వర్లు, కార్మిక విభాగం అధ్యక్షుడిగా దేరంగుల దుర్గయ్య, ఉపాధ్యక్షుడిగా కుంచాల శివ, వర్కింగ్ ప్రెసిడెంట్ గా ఒంటి పులి చెన్నారావు, వైస్ ప్రెసిడెంట్ గా మంజుల శ్రీకాంత్, యూత్ ప్రెసిడెంట్ గా గుంజ దుర్గారావు, యూత్ వైస్ ప్రెసిడెంట్ గా పల్లపు రాజు, సోషల్ మీడియా కోఆర్డినేటర్ గా దేరంగుల సత్యం, ప్రచార కార్యదర్శిగా తురక పిచ్చయ్య, మండల కన్వీనర్ గా పల్లపు రామారావు లు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులుపల్లపు సైదులు, మహంకాళి సైదులు, వడ్డెర సంఘం నాయకులు పాల్గొన్నారు.

## మేము సైతం ఆధ్వర్యంలో హాస్టల్ విద్యార్థులకు దుప్పట్ల పంపిణీ

ఆలేరు, డిసెంబరు 01, (ప్రజాజ్యోతి): సమాజ సేవా కార్యక్రమంలో భాగంగా వసతి గృహాలలో చదువుతున్న విద్యార్థులకు దుప్పట్లు అందజేస్తున్నట్లు మేము



సైతం స్వచ్ఛంద సేవా సంస్థ అధ్యక్షుడు కొండ్రాజు వెంకటేశ్వరరాజు తెలిపారు. నవంబర్ 26 వ తేదీన పత్రికలలో వచ్చిన వార్తలకు స్పందిస్తూ చలి తీవ్రతను దృష్టిలో ఉంచుకొని గిరిజన బాలుర వసతి గృహం కు చెందిన 35 మంది విద్యార్థులకు దుప్పట్లు పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సంస్థ ఉపాధ్యక్షుడు కుల నర్సింలు, ప్రధాన కార్యదర్శి తుంగ కుమార్, కోశాధికారి చిక్క శ్రావణ్ కుమార్, కార్యవర్గ సభ్యులు దూసరి మురళి, గల్మ రాజేందర్ రెడ్డి, అంగడి ఆంజనేయులు, ఎర్రగొల్ల పాండు, చందా ఉపేందర్, కేతావత్ క్రాంతి నాయక్, గాజుల వెంకటేష్ యాదవ్, భీమ గాని రమేష్ తదితరులు ఉన్నారు.

## మర్యాదపూర్వకంగా మహేష్ గౌడును కలిసిన సర్వాయి పాపన్న మోకు దెబ్బ నాయకులు

ఆలేరు, డిసెంబరు 01, (ప్రజాజ్యోతి): రాష్ట్రస్థాయి గౌపా కార్తీక మాసం వనభోజాలు పురస్కరించుకొని తెలంగాణ కాంగ్రెస్ పార్టీ



రాష్ట్ర అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ ను ఆదివారం యాదాద్రి భువనగిరి జిల్లా సర్వాయి పాపన్న మోకు దెబ్బ జిల్లా అధ్యక్షుడు దూడల రమేష్ గౌడ్ మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా మహేష్ కుమార్ గౌడ్ కు శాలువాగప్పి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా రమేష్ గౌడ్ ఆయనతో మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో ఉన్న గౌడ సోదరులందరికీ సేఫ్టీ మోకులను అందించాలని, తాడిచెట్టు నుండి పడిపోయిన గౌడ సోదరులకు ప్రభుత్వ సహాయం త్వరగా అందేందుకు కృషి చేయాలని మహేష్ గాడుకు వినతిపత్రం అందజేశారు.

## ట్రాక్టర్ కిందపడి డ్రైవర్ మృతి

మిర్యాలగూడ, డిసెంబర్ 01,( ప్రజాజ్యోతి ): విధి వక్రీకరించి తాను డ్రైవర్ గా పనిచేస్తున్న ట్రాక్టర్ కిందనే ప్రమాదవశాత్తు పడి యువకుడు మృతి చెందిన సంఘటన మిర్యాలగూడ మండలంలోని లక్ష్మీపురంలో శనివారం చోటుచేసుకుంది.



రూరల్ ఎస్సై పి.లోకేష్ తెలిపిన ప్రకారం గ్రామానికి చెందిన పేరు పొంగు మదన్ (23)డ్రైవర్ గా పని చేస్తాడు. గ్రామానికి చెందిన పాతకోటి శ్రీను కౌలుకు చేస్తున్న వ్యవసాయ భూమిలో వరి కోత మిషన్ పనిచేస్తుండగా ధాన్యాన్ని నింపేందుకు ట్రాక్టర్ పై డ్రైవర్ గా కూలికి వెళ్ళాడు. ట్రాక్టర్ మిషన్ కు దగ్గరగా పెట్టే క్రమంలో ప్రమాదవశాత్తు అదుపుతప్పి కింద పడిపోవటంతో రన్నింగ్ లో ఉన్న ట్రాక్టర్ ట్రాలీ అతని తల మీదుగా వెళ్ళటం తో తీవ్ర గాయాలతో అక్కడికక్కడే మృతి చెందాడు. మృతునికి భార్య రజిత, ఇద్దరు కుమారులు ఉన్నారు. ఆదివారం మృతుని భార్య ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై లోకేష్ తెలిపారు.

ప్రజాజ్యోతి

సోమవారం, 02 డిసెంబర్ 2024

## జర్నలిస్టుల సమస్యలను పరిష్కరించాలి

### తెలంగాణా జర్నలిస్ట్ యూనియన్ జిల్లా అధ్యక్షులు.షానూర్ బాబా

అడ్డగూడూర్ డిసెంబర్ 1 (ప్రజా జ్యోతి)

తెలంగాణ జర్నలిస్టు యూనియన్ యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులు యం. డి. షానూర్ బాబా మాట్లాడుతూ అర్హులైన జర్నలిస్టులు అందరికీ అక్రిడేషన్ కార్డులు అందించాలని, జర్నలిస్టులకు నివాసయోగ్యకరమైన ఇండ్ల స్థలాలు అందించి ఇందిరమ్మ గృహ పథకం కింద ఇండ్లు నిర్మించి ఇవ్వాలని,వృత్తిపరంగా



అనారోగ్యానికి గురైనప్పుడు కార్పొరేట్ హాస్పిటల్లో ఉచిత వైద్యం అందించి ఆదుకోవాలని , జర్నలిస్టులపై దాడులకు పాల్పడిన వ్యక్తులపై కఠిన చర్యలు తీసుకోవాలని, తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఉచిత బస్సు సౌకర్యం కల్పించాలని, జర్నలిస్టు పిల్లలకు కార్పొరేట్ స్థాయి పాఠశాలలో ఉచిత విద్యను అందించాలని, జర్నలిస్టులకు గౌరవ వేతనాన్ని 15వేలు అందించాలని కోరారు. తక్షణమే జర్నలిస్టుల సమస్యలను పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఫసి ,జిల్లా ప్రధాన కార్యదర్శి వెంకన్న, జిల్లా ఉపాధ్యక్షులు రషీద్, సభ్యులు శ్రీనివాస్ పాల్గొన్నారు.

## విద్యార్థులకు నాసిరకం భోజనం పెట్టారో సహించేది లేదు

### - ఎమ్మెల్యే బి ఎల్ ఆర్
### - ఆదర్శ పాఠశాల ఆకస్మిక తనిఖీ

దామరచర్ల, డిసెంబర్ 01,( ప్రజాజ్యోతి ): విద్యార్థులకు నాణ్యతలేని నాశిరకం భోజనం పెట్టారో సహించేది లేదు కఠిన చర్యలు తప్పవని మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి( బిఎల్ఆర్ ) మోడల్ స్కూల్ ప్రిన్సిపల్,సిబ్బందిని ఘాటుగా హెచ్చరించారు.ఆదివారం దామరచర్ల మండలం బొత్తల పాలెం వద్ద ఉన్న





తెలంగాణ ఆదర్శ పాఠశాల హాస్టల్ లో ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన వంటగది, హాస్టల్ పరిసరాలను పరిశీలించారు. శనివారం డివిఎన్ స్థాయి అధికారుల పరిశీలనలో ఈ పాఠశాల పైనే ఆరోపణలు ఎక్కువగా వినిపించాయని, మరోసారి ఫిర్యాదులు అందితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. విద్యార్థులకు సక్రమంగా నాణ్యమైన భోజనం అందించేందుకే ముఖ్యమంత్రి మేస్ చార్జీలు పెంచారని అన్నారు. పేదలకు కార్పొరేట్ స్థాయి విద్య అందించేందుకు ప్రభుత్వం కృషి చేస్తుందని, కొందరి అధికారులు సిబ్బంది నిర్వాకంతో ప్రభుత్వానికి చెడ్డ పేరు వస్తే సహించేది లేదన్నారు. హాస్టల్లో ఇలాంటి సమస్య ఉన్న నేరుగా తన దృష్టికి తీసుకురావాలని విద్యార్థులకు తన ఫోన్ నెంబర్ అందజేశారు. అధికారులు తాను నిరంతరం ఆకస్మిక తనిఖీలు చేపడతామని తెలిపారు. ప్రభుత్వం అందించే సౌకర్యాలను వినియోగించుకొని విద్యార్థులు ఉన్నతంగా చదవాలని కోరారు. ఆయన వెంట కాంగ్రెస్ నాయకులు బిఎల్ఆర్ బ్రదర్స్ ఉన్నారు.

## అంతర్ జిల్లా బాల బాలికల బేస్ బాల్ జట్ల ఎంపిక

మిర్యాలగూడ, డిసెంబర్ 01,( ప్రజాజ్యోతి ): 4వ అంతర్ జిల్లా బాల బాలికల బేస్ బాల్ జట్ల ఎంపిక ఆదివారం



పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆవరణలో జరిగినట్లు నల్గొండ జిల్లా బేస్ బాల్ అసోసియేషన్ అధ్యక్ష, కార్యదర్శులు అమరావతి సైదులు, చిర్ర మల్లేష్ లు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అసోసియేషన్ ఆధ్వర్యంలో నాల్గవ అంతర్ జిల్లా బేస్ బాల్ క్రీడల్లో ఎంపికైన మహిళా జట్లు జగిత్యాల జిల్లాలోఈనెల 7, 8, 9 తేదీలలో జరిగే నాల్గవ సీనియర్ అంతర్ జిల్లా బేస్ బా ల్ టోర్నమెంట్ లో పాల్గొంటాయన్నారు.అదేవిధంగా ఈనెల 13, 14, 15 తేదీలలో మహబూబాబాద్ జిల్లా కేంద్రంలో జరిగే టోర్నమెంట్ లో కూడా ఈ జట్లు పాల్గొంటాయన్నారు.పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నూకల వేణుగోపాల్ రెడ్డి, ట్రాఫిక్ ఎస్ఐ బండి మోహన్ బాబు యాదవ్ లు ముఖ్య అతిథులుగా పాల్గొన్న ఈ కార్యక్రమానికి నల్గొండ జిల్లా నలుమూలల నుండి 160 మంది క్రీడాకారులు ఈ ఎంపిక కార్యక్రమంలో పాల్గొన్నట్లు వారు తెలిపారు. వారిలో పురుషుల నుండి 18, మహిళల నుండి 18 మందిని ఎంపిక



చేసినట్లు తెలిపారు. వారే కాకుండా స్టాండ్ బై పద్ధతిలో ఇరువిభాగాల నుండి ఏడుగురిని ఎంపిక చేసినట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో పి ఈ టి లు కన్నెబోయిన వెంకటేశ్వర్లు, బాల్తి వెంకటరత్నం,మద్దివెంకటేశ్వర్లు, సీనియర్ కబడ్డీ క్రీడాకారుడు జంగా లక్ష్మణ్ యాదవ్, ఉస్మాన్, సూర్యాపేట జిల్లా బేస్ బాల్ అసోసియేషన్ సెక్రటరీ జోజి,సుజాత, సునీల్, నాగమణి, మంజుల, సంతోష్ తదితరులున్నారు.

## ఫ్రెండ్స్ క్లబ్ ఆధ్వర్యంలో సీనియర్ మహిళల కబడ్డీ సెలక్షన్స్

ఆలేరు, డిసెంబర్ 01(ప్రజాజ్యోతి): 71 వ సీనియర్స్ మహిళల కబడ్డీ సెలక్షన్ ఆదివారం ఆలేరు పట్టణంలోని ఫ్రెండ్స్ క్లబ్ ఆధ్వర్యంలో



నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన యాదాద్రి భువనగిరి జిల్లా కమిటీ అసోసియేషన్ అధ్యక్షుడు గొంగిడి మహేందర్ రెడ్డి మాట్లాడుతూ ఫ్రెండ్స్ క్లబ్ ఆధ్వర్యంలో గత కొన్ని సంవత్సరాలుగా అనేక క్రీడా పోటీలు నిర్వహించడం ద్వారా అందరూ క్రీడాకారులను రాష్ట్రస్థాయికి పరిచయం చేసిన ఘనత సంస్థ అధ్యక్షుడు పూల నాగయ్యకు దక్కిందని అన్నారు. ఈ సందర్భంగా జిల్లా నుండి వచ్చిన 126 మంది క్రీడాకారులు ఈ పోటీలకు హాజరయ్యారు. ఈ కార్యక్రమానికి జిల్లా యువజన క్రీడా శాఖల అధికారి ధనుంజయ, ఆలేరు మున్సిపల్ చైర్మన్ వస్పరి శంకరయ్య,



కబడ్డీ అసోసియేషన్ కోశాధికారి గంధమల కుమార్, పిఆర్టియు మండల అధ్యక్షుడు మాదాసు జోసెఫ్, సహాయ కార్యదర్శి చిందం విజయకుమార్, జిత్తు నరేష్, పూల చంద్రకుమార్, యాట సందీప్, శ్రావణ్, అనిల్, వ్యాయామ ఉపాధ్యాయులు రజిత, శ్రీలత, రజిత, ఫ్రెండ్స్ క్లబ్ సభ్యులు, క్రీడాకారులు పాల్గొన్నారు.

## ఘనంగా దివంగత నేత సాగర్ మాజీ ,ఎమ్మెల్యే నోముల నర్సింహయ్య 04వ వర్ధంతి

నిడమానూరు డిసెంబర్ 01,( ప్రజాజ్యోతి): దివంగత నేత సాగర్ మాజీ ఎమ్మెల్యే నోముల నర్సింహయ్య 04వ వర్ధంతి వేడుకలను నిడమనూరు మండలం వేంపాడు గ్రామ పరిధిలో నాగార్జునసాగర్ మాజీ ఎమ్మెల్యే నోముల నర్సింహయ్య కుటుంబ సభ్యులు, బీఆర్ఎస్ నాయకులు,కార్యకర్తలు ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వేంపాడు స్టేజి వద్ద ఉన్న లేదు దివంగత నేత నోముల నర్సింహయ్య విగ్రహానికి ఆదివారం నాగార్జున సాగర్ మాజీ ఎమ్మెల్యే నోముల భగత్ యాదవ్ తన తల్లి నోముల లక్ష్మీ కుటుంబ సభ్యులతో కలిసి నర్సింహయ్య విగ్రహానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా నోముల భగత్ యాదవ్ మాట్లాడుతూ.. బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి తన తండ్రి చేసిన కృషిని కొనసాగిస్తామని, అయన ఆశయ సాధనకు కట్టుబడి ఉంటామన్నారు. సాగర్ నియోజక వర్గ ప్రజలకు అండగా ఉంటామన్నారు. ఈకార్యక్రమంలో ట్రైకార్ మాజీ చైర్మన్, ఆల్ ఇండియా బంజారా సంఘం రాష్ట్ర అధ్యక్షుడు ఇస్లావత్ రాంచందర్ నాయక్, యడవెల్లి విజయేందర్ రెడ్డి, సంపత్ కుమార్, ఉద్యమకారులు, బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు,తదితరులు పాల్గోన్నారు.





## గ్యాస్ సంస్థల ఆధ్వర్యంలో.. ప్రమాదాలపై మహిళలకు అవగాహన సదస్సు,వంటల పోటీలు

మిర్యాలగూడ, డిసెంబర్ 01,( ప్రజాజ్యోతి ):
మిర్యాలగూడ పట్టణంలో ఆదివారం గ్యాస్ సంస్థలు హెచ్





పి,ఇండేన్, భారత్ గ్యాస్ ఏజెన్సీల ఆధ్వర్యంలో మహిళలకు ప్రమాదాలపై అవగాహన సదస్సు, వంటలు పోటీలు నిర్వహించి బహుమతులు అందజేశారు. కృష్ణ కాలనీలో హరివిల్లు అపార్ట్మెంట్ లో ఏర్పాటుచేసిన ఈ కార్యక్రమంలో డీలర్ ప్రతాప్ మాట్లాడుతూ మహిళలు సురక్షిత విధానంలో వంట చేయాలని, తరచుగా గ్యాస్ పైప్, రెగ్యులేటర్ తనిఖీ చేయాలని కోరారు. గ్యాస్ ట్రబుల్ లో ఎలాంటి రిపేర్ వచ్చిన సొంతంగా రిపేరు చేయటం మానుకొని ఏజెన్సీల వద్ద అందుబాటులో ఉన్న మెకానిక్ లకు తెలియజేయాలని కోరారు. అత్యవసర సమయాలలో 1906 నెంబర్ కు కాల్ చేసి సహాయం పొందాలని తెలిపారు.గ్యాస్ ను ఏ విధంగా పొదుపుగా వాడుకోవాలో అవగాహన కల్పించారు. అనంతరం మహిళలకు వంటల పోటీలు నిర్వహించారు. గుడిపాటి అనిత న్యాయ నిర్ణేతగా వ్యవహరించిన ఈ కార్యక్రమంలో ఆర్ సునీత, ఎస్ సరిత, పి మాధవిలు బహుమతులు అందుకున్నారు. ఈ కార్యక్రమంలో గుడిపాటి నవీన్, నరేందర్, విజయ్ కుమార్, భాగ్యలక్ష్మి, పద్మ, మంజుల తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ షాక్ తో రైతు మృతి

మఠంపల్లి డిసెంబర్ 1 ప్రజా జ్యోతి :
మఠంపల్లి మండలం చెన్నాయి పాలెం గ్రామంలో ఆదివారం విద్యుత్ షాక్ తో బానోతు శంకర్ అనే రైతు మృతి చెందారు.మృతుడి కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం సుమారు మధ్యాహ్నం సమయంలో ట్రాన్స్ఫార్మర్ ఆన్ చేయడానికి పోగా 11 కెవి తీగలు ట్రాన్స్ఫారానికి టచ్ అయి ఉండటం వల్ల రైతు శంకర్ అక్కడికక్కడే మృతి చెందారు. మృతునికి భార్య నలుగురు పిల్లలు ఉన్నట్లు తెలిపారు. రైతు శంకర్ మృతి చెందడంతో ఆ గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి.



## ఉచిత నేత్ర వైద్య శిబిరం....

మోతె డిసెంబర్ 1( ప్రజాజ్యోతి ):
మండల కేంద్రంలోని సిరికొండ గ్రామంలో ఉచిత నేత్ర వైద్య శిబిరం క్యాంపును కంచికామ కోటి ట్రస్ట్ వారి శంకర కంటి ఆస్పత్రి వారు



నిర్వహించారు..వారు కంటి పరీక్షలు ఉచితంగా చేసి సంబంధిత రోగులకు సర్జరీ అవసరమైన వారిని ఉచితంగా హైదరాబాద్ ఆపరేషన్ కొరకు తీసుకెళ్లారు వారే పూర్తి బాధ్యతతో హైదరాబాద్ ఆస్పత్రికి తీసుకెల్లారు.ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు కంపాటి జానయ్య ,ఉప్పల జానయ్య,ఉప్పల ఉప్పయ్య ,ఇలాంటి ఉచిత సేవలు ఎంతో ఆమోగమని ఆ ట్రస్ట్ వారికి డాక్టర్లకు కృతజ్ఞతలు తెలియజేశారు..ఈ కార్యక్రమంలో డాక్టర్లు రోగులు తదితరులు పాల్గొన్నారు.

## సన్నాహక మ్యాచ్‌లో టీమిండియా విజయం

ఆస్ట్రేలియాతో పింక్ బాల్ టెస్ట్‌కు ముందు ప్రెసిడెంట్ ఎలెవన్‌తో జరిగిన సన్నాహక మ్యాచ్‌లో టీమిండియా విజయం సాధించింది. శుభ్‌మన్ గిల్(62 బంతుల్లో 7 ఫోర్లతో 50) హాఫ్ సెంచరీతో రాణించగా.. తెలుగు తేజం నితీష్ కుమార్ రెడ్డి(32 బంతుల్లో 5 ఫోర్లు, సిక్స్‌తో 42), వాషింగ్టన్ సుందర్(36 బంతుల్లో 5 ఫోర్లతో 42 నాటౌట్), యశస్వి జైస్వాల్(59 బంతుల్లో 9 ఫోర్లతో 45) విధ్వంసకర బ్యాటింగ్‌తో చెలరేగారు. దాంతో ఈ సన్నాహక మ్యాచ్‌లో భారత్ 5 వికెట్ల తేడాతో విజయం సాధించింది. రెండు రోజుల ఈ వామప్ మ్యాచ్‌లో తొలి రోజు వర్షంతో తుడిచిపెట్టుకుపోయిన విషయం తెలిసిందే. కాన్‌బెరాలో శనివారం ఎడతెరిపి లేకుండా కురిసిన వర్షంతో టాస్ వేయడానికి కూడా కుదరలేదు. దాంతో అంపైర్లు తొలి రోజును ఆటను రద్దు చేశారు. రెండో రోజు అయిన ఆదివారం వర్షం లేకపోవడంతో 50 ఓవర్ల చొప్పున మ్యాచ్ ఆడేందుకు ఇరు జట్లు అంగీకరించాయి. ఈ మ్యాచ్‌లో టాస్ ఓడి బ్యాటింగ్‌కు దిగిన ప్రధాని ఎలెవన్ 43.2 ఓవర్లలో 240 పరుగులకు కుప్పకూలింది. ఓపెనర్ సామ్ కోన్‌స్టాస్(97 బంతుల్లో 14 ఫోర్లు, సిక్స్‌తో 107) సెంచరీతో రాణించగా.. టేయిలెండర్ హన్నో జకోబ్స్(60 బంతుల్లో 4 ఫోర్లు, 2 సిక్స్‌లతో 61) హాఫ్ సెంచరీతో సత్తా చాటాడు. భారత బౌలర్లలో హర్షిత్ రాణాతో పాటు ఆకాశ్ దీప్(2/58) రెండు వికెట్లు తీయగా.. మహమ్మద్ సిరాజ్, ప్రసిధ్ కృష్ణ, వాషింగ్టన్ సుందర్, రవీంద్ర జడేజా తలో వికెట్ తీసారు. తెలుగు తేజం నితీష్ కుమార్ రెడ్డికి ఒక్క వికెట్ దక్కలేదు. ఈ సన్నాహక మ్యాచ్‌లో టీమిండియా స్టార్ పేసర్ జస్‌ప్రీత్ బుమ్రా బౌలింగ్ చేయలేదు. అనంతరం భారత్ 46 ఓవర్లలో 5 వికెట్లకు 257 పరుగులు చేసి గెలుపొందింది. కేఎల్ రాహుల్(27), రవీంద్ర జడేజా(27) పర్వాలేదనిపించగా.. మిడిలార్డర్‌లో బ్యాటింగ్ చేసిన రోహిత్ శర్మ(3) తీవ్రంగా నిరాశపరిచాడు. సర్ఫరాజ్ ఖాన్(1) కూడా వచ్చిన అవకాశాన్ని అందిపుచ్చుకోలేకపోయాడు. ఈ సన్నాహక మ్యాచ్‌లో విరాట్ కోహ్లీ, రిషభ్ పంత్, ధ్రువ్ జురెల్ బ్యాటింగ్ చేయలేదు.ఐదు టెస్ట్‌ల బోర్డర్ గవాస్కర్ ట్రోఫీలో భాగంగా శుక్రవారం నుంచి అడిలైడ్ వేదికగా ఆస్ట్రేలియాతో పింక్ బాల్ టెస్ట్ జరగనుంది. పెర్త్ వేదికగా జరిగిన తొలి టెస్ట్‌లో టీమిండియా 295 పరుగుల భారీ తేడాతో విజయం సాధించి ఐదు టెస్ట్‌ల సిరీస్‌లో 1-0తో ఆధిక్యంలో నిలిచింది. అంతకుముందు టీమిండియా యువ పేసర్ హర్షిత్ రాణా (4/44) నిప్పులు చెరిగాడు. వర్షం అంతరాయం కారణంగా 50 ఓవర్లకు కుదించిన ఈ పింక్ బాల్ ప్రాక్టీస్ మ్యాచ్‌లో భారత బౌలర్ల ధాటికి ముందుగా బ్యాటింగ్ చేసిన ప్రధాని ఎలెవన్ 43.2 ఓవర్లలో 240 పరుగులకు కుప్పకూలింది. ఓపెనర్ సామ్ కోన్‌స్టాస్(97 బంతుల్లో 14 ఫోర్లు, సిక్స్‌తో 107) సెంచరీతో రాణించగా.. టేయిలెండర్ హన్నో జకోబ్స్(60 బంతుల్లో 4 ఫోర్లు, 2 సిక్స్‌లతో 61) హాఫ్ సెంచరీతో సత్తా చాటాడు. భారత బౌలర్లలో హర్షిత్ రాణాతో పాటు ఆకాశ్ దీప్(2/58) రెండు వికెట్లు తీయగా.. మహమ్మద్ సిరాజ్, ప్రసిధ్ కృష్ణ, వాషింగ్టన్ సుందర్, రవీంద్ర జడేజా తలో వికెట్ తీసారు. తెలుగు తేజం నితీష్ కుమార్ రెడ్డికి ఒక్క వికెట్ దక్కలేదు. ఈ సన్నాహక మ్యాచ్‌లో టీమిండియా స్టార్ పేసర్ జస్‌ప్రీత్ బుమ్రా బౌలింగ్ చేయలేదు.రెండు రోజుల ఈ వామప్ మ్యాచ్‌లో తొలి రోజు వర్షంతో తుడిచిపెట్టుకుపోయిన విషయం తెలిసిందే. కాన్‌బెరాలో శనివారం ఎడతెరిపి లేకుండా కురిసిన వర్షంతో టాస్ వేయడానికి కూడా కుదరలేదు. దాంతో అంపైర్లు తొలి రోజును ఆటను రద్దు చేశారు. రెండో రోజు అయిన ఆదివారం వర్షం లేకపోవడంతో 50 ఓవర్ల చొప్పున మ్యాచ్ ఆడేందుకు ఇరు జట్లు అంగీకరించాయి. టాస్ గెలిచిన రోహిత్ శర్మ బౌలింగ్ ఎంచుకున్నాడు. ఆట ప్రారంభమైన కాసేపటికే వర్షం అంతరాయం కలిగించింది. అరగంట అంతరాయం తర్వాత ఆట తిరిగి ప్రారంభమవ్వగా.. భారత బౌలర్లు తమ పనిని మొదలుపెట్టారు. ఓపెనర్ మ్యాట్ రేన్‌షా(5) సిరాజ్ ఔట్ చేయగా.. ఆ మరుసటి ఓవర్‌లోనే జయ్‌డెన్ గుడ్‌విన్(4)ను ఆకాశ్‌దీప్ పెవిలియన్ చేర్చాడు. ఈ పరిస్థితుల్లో జాక్ క్లేటన్(40)తో కలిసి సామ్ ఆదుకున్నాడు. మూడో వికెట్‌కు 109 పరుగులు జోడించి ప్రమాదకరంగా మారిన ఈ జోడీని హర్షిత్ రాణా విడదీసాడు. జాక్ క్లేటన్‌ను క్లీన్ బౌల్డ్ చేసిన రాణా.. అదే ఓవర్ చివరి బంతికి క్రీజులోకి వచ్చిన ఓలీవర్ డేవిస్(0)ను క్లీన్ బౌల్డ్ చేశాడు.

## దుకాణాలను తొలగించాలి.

మునగాల గ్రామ కార్యదర్శి చంద్రశేఖర్.

మునగాల డిసెంబరు 01 (ప్రజా జ్యోతి):-
మునగాల మండల కేంద్రంలో 1.56 కోట్ల రూపాయల నిధులతో నిర్మించిన ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ప్రారంభోత్సవానికి అధికారులు





సన్నద్ధం చేస్తున్న సందర్భంగా నూతన భవనానికి ఎదురుగా ఉన్న పాత ఆర్ అండ్ బి బిల్డింగును గత కొద్ది రోజుల క్రితం కూల్చారు. అదేవిధంగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ప్రహరీ గోడకు ముందు ఆరోగ్య కేంద్రం అగుపడకుండా అడ్డుగా నిలిపిన దుకాణాలను (డబ్బా కొట్లు) వచ్చే బుధవారం లోగా స్వచ్ఛందంగా తీసివేయాలని లేకపోతే పోలీస్ ,ఆర్ అండ్ బి, రెవిన్యూ అధికారులతో కలిసి గ్రామపంచాయతీ సిబ్బంది జెసిబి సహాయంతో తొలగిస్తామని, దుకాణాల నిర్వాహకులకు నోటీసులు జారీ చేశామని కార్యదర్శి చంద్రశేఖర్ తెలిపారు. అదేవిధంగా ప్రజలకు ఇబ్బంది కలిగించే విధంగా గ్రామంలో గేదెలు చెత్తకుప్పలు, రేకులు ఇలాంటివి వీధులలో ఉంచిన వారికి కూడా నోటీసులు జారీ చేశామన్నారు.

## సింహగర్జన సభకు తరలి వెళ్ళిన మాలమహానాడు నాయకులు

మునగాల డిసెంబర్. 01(ప్రజా జ్యోతి):-
మాలల హక్కుల సాధన కోసం తెలంగాణ రాష్ట్ర మాల మహానాడు



ఆధ్వర్యంలో ఆదివారం హైదరాబాద్ నగరంలో సికింద్రాబాద్ పెరేడ్ గ్రౌండ్స్ లో నిర్వహించనున్న హలో మాల చలో హైదరాబాద్ మాలల సింహగర్జన బహిరంగ సభకు మండల పరిధిలోని నారాయణ గూడెం గ్రామ మాల మహానాడు సంఘం నాయకులు పెద్ద ఎత్తున తరలి వెళ్లారు, ఈ సందర్భంగా మాలమహానాడు నాయకులు కోలుకులపల్లి పుల్లయ్య, ప్రభాకర్, భాస్కర్ దావీదు మదు పేతురు గోపయ్య మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణతో మాలలకు జరుగుతున్న తీవ్ర అన్యాయాన్ని ఖండిస్తూ రాష్ట్రవ్యాప్తంగా మాలలు ఐక్యంగా పోరాటానికి సిద్ధం కావాలని ,సమాజంలో ఎస్సీ సామాజిక వర్గానికి చెందిన మాలలకు సమాన అవకాశాలు గుర్తింపు కోసం, సంఘ ఐక్యతకు నేడు నిర్వహిస్తున్న సింహగర్జన సభ ఒక దిక్సూచిగా నిలుస్తుందని వారు ఆశాభావం వ్యక్తం చేశారు, ఈ కార్యక్రమంలో మధు, దావీద్, బక్కయ్య, గోపయ్య, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## మంచిగా చదువుకొని ఉన్నత స్థానాలకు ఎదగాలి

**– జిల్లా కలెక్టర్ హనుమంత రావు**
**– జిల్లా కలెక్టర్ హనుమంత రావు సర్టిఫికెట్లు అందజేత పోచంపల్లిలో ప్రజా పాలన–ప్రజా విజయోత్సవాలు**

భూదాన్ పోచంపల్లి, డిసెంబర్ 01 (ప్రజాజ్యోతి) విద్యార్థులు మంచిగా చదువుకొని జీవితంలో ఉన్నత స్థానాలకు ఎదగాలని జిల్లా కలెక్టర్ హనుమంత రావు ఆకాంక్షించారు.

యాదాద్రి భువనగిరి జిల్లాలోని భూదాన్ పోచంపల్లి ప్రజా పాలన–ప్రజా విజయోత్సవాలు కార్యక్రమాలలో భాగంగా మొదటి రోజు వేదిరే రామచంద్రారెడ్డి, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల (బాలుర) విద్యా శాఖ ఆధ్వర్యంలో మండల స్థాయిలో పాఠశాల విద్యార్థినీ విద్యార్థులకు పునరుత్పాదక వనరులు అనే అంశం మీద వ్యాసరచన పోటీలు నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా వ్యాసరచన పోటీలలో మొదటి మూడు స్థానాల్లో వచ్చిన వారికి








యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంత రావు సర్టిఫికెట్లు అందజేశారు. అలాగేవిద్యార్థినీ విద్యార్థులకు ప్రజా విజయోత్సవాలలో భాగంగా స్వీట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పదవ తరగతి చదువుచున్న విద్యార్థినీ విద్యార్థులకు తగు సూచనలు ఇవ్వడం జరిగింది.. వార్షిక పరీక్షలలో మంచి మార్కులు పొందాలని కోరారు. మంచిగా చదువుకుంటే ఉన్నత స్థానాలకు వెళ్ళవచ్చని కలెక్టర్ హితబోధ చేశారు.

ఉపాధ్యాయులు విద్యార్థులకు అర్థమయ్యే విధంగా పాఠాలు బోధించాలన్నారు. మండలంలో క్విజ్ పోటీలు నిర్వహించాలని మండల విద్యాధికారికి కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ విజయలక్ష్మి, మున్సిపల్ కమీషనర్ వెంకటేశ్వర్లు,మండల విద్యాధికారి ప్రభాకర్ ప్రధానోపాధ్యాయులు మనోహర్, కరుణాకర్ ఉపాధ్యాయులు,మండల విద్యా వనరుల కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.



## ప్రభుత్వ అత్యంత వెనుకబడిన కులాల జాబితాలో సగరలను చేర్చాలి

### సగరులను బిసి డి నుండి ఏ లోకి మార్చాలి
### సగర సంఘం జిల్లా అధ్యక్షుడు నేర్లకంటి రవికుమార్ సగర
### సగర సంఘం నూతన కమిటీ ఎన్నిక

నల్లగొండ డిసెంబర్ 1 (ప్రజాజ్యోతి) సగర కులస్తులను ప్రభుత్వం అత్యంత వెనుకబడిన కులాల జాబితాలో చేర్చాలని సగర సంగం జిల్లా అధ్యక్షుడు నేర్లకంటి రవికుమార్ సగర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అదేవిధంగా సగరులను బీసీ డి గ్రూప్ నుండి ఏ గ్రూపులోకి మార్చాలని కోరారు. ఆదివారం నల్గొండ పట్టణంలోని సాగర్ రోడ్ లో స్థానిక ఇంద్రారెడ్డి ఫంక్షన్ హాల్ లో సగర సంగం నలగొండ పట్టణ కమిటీ సమావేశం జరిగింది. ఈ సమావేశానికి ఆయన హాజరై మాట్లాడుతూ సగర ఉప్పరులు ప్రపంచానికే వన్నెతెచ్చే అద్దాలమేడలను నిర్మించడంలో ఆధునిక ఇంజనీర్లుగా నిలుస్తున్నామన్నారు. ఎన్ని ప్రభుత్వాలు మారినా సగరుల జీవన విధానంలో మార్పు లేదన్నారు. ప్రభుత్వపరంగా సగరులకు ఎలాంటి రాజకీయ ఆర్థిక సమానత్వ హక్కులు పొందలేక అనేక అవస్థలు పడుతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. 75 సంవత్సరాల స్వాతంత్ర కాలంలో ఇంకా వెనుకబాటుకు సగరులు, సగరుల హక్కుల సాధన కొరకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు చొరవ తీసుకోవాలని కోరారు. విద్యా, ఉద్యోగ వివిధ సంస్థల్లో సగరులకు ప్రాతినిధ్యం కల్పించాలని ఈ సందర్భంగా ప్రభుత్వాన్ని కోరారు. అనంతరం నల్లగొండ పట్టణ నూతన సగర కుల సంఘం, మహిళా కమిటీ, యువజన కమిటీ లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా రాసాల నరేందర్ సగర,ప్రధాన కార్యదర్శిగా నేర్లకంటి రాములు సగర, కోశాధికారిగా రాసాల ఆంజనేయులు సగర,మహిళా అధ్యక్షురాలుగా గొల్లూరి మంగమ్మ సగర,ప్రధాన కార్యదర్శిగా గొల్లూరి కృష్ణవేణి సగర, కోశాధికారిగా రాసాల రాధిక సగర,ఉపాధ్యక్షురాలుగా బూరుగుపల్లి హేమలత సగర,సంయుక్త కార్యదర్శిగా రాసాల శైలజ సగర,యువజన సంఘం అధ్యక్షుడుగా రాసాల యాదయ్య సగర,ప్రధాన కార్యదర్శిగా రాసాల యోగేష్ సగర, కోశాధికారిగా కొలుగురి రమాకాంత్ సగర లు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ కార్యక్రమంలో సగర సంగం రాష్ట్ర ఉపాధ్యక్షుడు కల్లెట్ల మారయ్య సగర,రాష్ట్ర ప్రచార కార్యదర్శి సందుపట్ల లక్ష్మణ్ సగర,ప్రధాన కార్యదర్శి బి.కరుణాకర్ సగర,కోశాధికారి ప్రవీణ్ సగర,గంట కృష్ణయ్య సగర, ఆలేటి శివ ప్రసాద్ సగర,నేర్లకంటి దయాసాగర్ సగర,మాజీ మహిళా అధ్యక్షురాలు నేర్లకంటి వసంత సగర,ఉంగరాల సైదులు సగర,నేర్లకంటి సుధాకర్ సగర, గొల్లూరి వెంకటేశ్వర్లు సగర,శేఖర్ సగర,గొల్లూరి పుల్లయ్య సగర, యాదయ్య సగర,నర్సింహా సగర,శ్రీను సగర,కల్లేట్ల లింగయ్య సగర,నేర్లకంటి సత్తయ్య సగర, పెండెం వెంకటేష్ సగర,గంట సరిత సగర,ధనలక్ష్మి సగర,ఉంగరాల అనిత సగర,దుంపల నాగమ్మ సగర,ఉంగరాల వెంకన్న సగర, తదితరులు పాల్గొన్నారు.

## పదివేల రంగుల షేడ్స్‌తో ఇక్కత్ వస్త్రం

### మగ్గంపై నేసి అందరినీ ఆశ్చర్యానికి గురిచేసిన నేత కార్మికుడు

మగువలు మెచ్చే పట్టు చీరలకు నిలయం.. భారతదేశ సంస్కృతి సంప్రదాయాల ఔన్నత్యానికి ప్రతీక పోచంపల్లి చేనేత వస్త్రాలు. ఇక్కడి కళాకారులు నేసిన వస్త్రాలు అంతర్జాతీయ స్థాయిలో తళుకులీనుతున్నాయి. ఏడు రంగుల హరివిల్లు వర్ణాలను చూస్తూ విస్తు పోతుంటాం.. అలాంటిది చేనేత ఇక్కత్ వస్త్రాన్ని పదివేల రంగుల షేడ్స్‌తో మగ్గంపై నేసి అందరినీ ఆశ్చర్యానికి గురిచేశాడు నేత కార్మికుడు. కొత్తగా శాలువాపై పదివేల రంగుల డిజైన్లతో ఇండియా మ్యాప్‌ను ఆవిష్కరించి అందరినీ అబ్బుర పరుస్తున్నారు. తన సృజనాత్మకతతో 'సంత కబీర్' పురస్కారాన్ని పొందారు. చేనేత కళాకారుల నైపుణ్యానికి.. వస్త్ర పరిశ్రమకు పెట్టింది పేరు యాదాద్రి జిల్లా భూదాన్ పోచంపల్లి. ఇక్కడ చేనేత కార్మికులు నేసిన ఇక్కత్ వస్త్రాలకు ప్రపంచవ్యాప్త గుర్తింపు ఉంది. ఈ వస్త్రాలు ఫ్యాషన్ ప్రియులు, డిజైనర్లను ఆకట్టుకుంటాయి. ప్రకృతి సహజ సిద్ధంగా లభించే రంగులను వస్త్రాల తయారీలో వినియోగిస్తారు. యాదాద్రి జిల్లా భూదాన్ పోచంపల్లికి చెందిన చేనేత దంపతులు భోగ బాలయ్య, సరస్వతీ వినూత్న ఆవిష్కరణకు పెట్టింది పేరు. చేనేత రంగంలో సాంప్రదాయ పద్ధతులను పాటిస్తూనే, కొత్త పుంతలు తొక్కిస్తున్నారు. ఇక్కత్ వస్త్రాల తయారీలో వినూత్న ప్రయోగాలు చేస్తున్న ఈ దంపతులు మరో అద్భుతమైన వస్త్ర కళాఖండాలను రూపొందించారు.సాంప్రదాయ చేనేత వస్త్రాల తయారీలో కొన్ని రంగులు మాత్రమే వాడుతుంటారు. కానీ బాలయ్య నేసిన ఇక్కత్ వస్త్రంపై ఒకటి కాదు రెండు కాదు పదివేల రంగులు వాడటం చాలాఅరుదు. డబుల్ ఇక్కత్ వస్త్రంపై పదివేల రంగుల షెడ్స్ వచ్చేలా చేనేత వస్త్రాన్ని బాలయ్య దంపతులు నేశారు. పర్యావరణహితమైన (వ్యాట్ అండ్ ఎకో ఫ్రెండ్లీ) రంగులను ఉపయోగించి సుమారు 100 పూక చిటికీలు, 100 నిలువు చిటికీలను రూపొందించి అందులో పదివేల రంగులు వచ్చే విధంగా వివిధ రకాల షేడ్‌లను అద్ది తన చేనేత కళా ప్రతిభ ద్వారా పోచంపల్లి పట్టు చీరలు రూపొందించారు. అంతేగాక ఈ పట్టు చీరలు రెండు కొంగులు ఉండే విధంగా రూపొందించడం మరొక విశేషం. 11 నెలల పాటు ఈ దంపతులు శ్రమించి ప్రత్యేక చీర తయారు చేశారు. సుమారుగా ముడి సరుకు, నూలు, రంగులు, రసాయనాలు తదితర ఖర్చులతో కలిపి కేవలం వస్త్ర తయారీకి సుమారు లక్ష రూపాయలు ఖర్చు చేశారు. బాలయ్య గతంలో 1,400 రంగులలో చీర నేశారు. ఒక చీరలో 121 రంగులు, 121 వివిధ ఆకృతులతో మగ్గంపై చీర చేశారు. బాలయ్య దంపతులు మగ్గంపై డబుల్ ఇక్కత్ విధానంలో రుమాలు(స్కార్ఫ్)పై ఇండియా మ్యాప్ నేసి అందరితో ప్రశంసలు అందుకుంటున్నారు. కేంద్ర ప్రభుత్వం నిర్వహించిన ఆజాదీ కా అమృత మహోత్సవాలను పురస్కరించుకుని తన దేశభక్తి చాటేందుకు బాలయ్య ఇండియా మ్యాప్, మధ్యన చరఖా రాట్నం వచ్చేట్లుగా స్కార్ఫ్ నేశారు. ఇందుకోసం



మృదువుగా ఉండే ప్రత్యేకమైన నూలు, పర్యావరణ హితమైన పదివేల రంగులను వినియోగించారు. ఏకంగా పదివేల రంగుల (షేడ్స్)తో కూడిన షేడ్స్‌తో అద్భుతమైన డిజైన్లు రూపొందించారు. 46/46 అడుగుల సైజులో పదివేల రంగుల షేడ్స్‌తో కాటన్ ఇక్కత్ వస్త్రాన్ని తయారు చేశారు. సాంప్రదాయ చేనేత వస్త్రాల్లో ఇన్ని రంగులు వాడటం చాలాఅరుదు. అయినా సరే బోగ బాలయ్య సాహసం చేశాడు. రెండేళ్లుగా తాను అనుకున్న విధంగా కష్టపడి మగ్గంపై నేసిన వస్త్రంపై రంగుల ప్రపంచాన్ని ఆవిష్కరించారు. ఇప్పటికే బాలయ్య దంపతులు రాష్ట్ర ప్రభుత్వం సంత కబీర్ అవార్డుతో పాటు ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ అవార్డును అందుకున్నారు. వినూత్నమైన వస్త్ర తయారీతో పదివేల వర్ణ చిత్రాలతో రూపొందించిన ఇక్కత్ స్కార్ఫ్‌కు మరింత గుర్తింపు లభించేందుకు కృషి చేస్తున్నాని బాలయ్య చెబుతున్నారు. ఈ వినూత్నమైన ఆవిష్కరణతో జాతీయస్థాయిలో గుర్తింపు సాధించాలనేది నా కోరిక. నా కష్టానికి తగిన గుర్తింపు వస్తుందనే నమ్మకంతో ఉన్నానని బాలయ్య అంటున్నారు.